TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana






సంపుటి: 13 సంచిక: 21 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ మంగళవారం 14-01-2025 పేజీలు :8 వెల,రూ : 2.00


## తొలిరోజు

# 60 లక్షల మంది పవిత్ర స్నానాలు

**ప్రయాగ, తెలంగాణవాణి:**

మోక్షం కోసం, తమ పాపాలు పరిహారం అవుతాయన్న విశ్వాసంతోను లక్షలాది మంది ప్రజలు త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించారు. ఆధ్యాత్మికత, విశ్వాసం, సంస్కృతి, మతం, సంప్రదాయం, ఆధునిక సాంకేతికత %ు% ప్రయాగ్‌రాజ్‌లో గంగ, యమున, సరస్వతి నదుల సంగమంలో కలగలసిపోయాయి. 12 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఉత్సవంలో 45 రోజుల్లో 40 కోట్ల మందికిపైగా ప్రజలు పాల్గొంటారని ఆశిస్తున్నారు. ఈ ఉత్సవం కోసం ఖగోళ సంబంధిత ప్రస్తారణలు, కలయికలు 144 సంవత్సరాల తరువాత చోటు చేసుకుంటున్నందున ఇది విశ్వాసులకు మరింత శుభప్రదం అవుతుందని సాధువులు చెబుతున్నారు. పుష్య పౌర్ణమి సందర్భంగా శంఖారావాలు, భజనల నడుమ ఈ సుప్రసిద్ధ మేళా ప్రారంభం కాగా,సువిశాలమైన సంగమ్ ప్రాంతంలో ఉత్సుకత కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది.భక్తులు ఎక్కువగా బృందాలుగా 'జై గంగా మయ్యా' అని ఉచ్చరిస్తూ నీళ్ల దిశగా నడిచారు. 'ఉదయం 9.30 గంటల వరకు రమారమి 60 లక్షల మంది యాత్రికులు పుణ్య స్నానాలు ఆచరించారు' అని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. 'భారతీయ విలువలను, సంస్కృతిని అనుసరించే కోట్లాది మంది ప్రజలకు అత్యంత ప్రత్యేక దినం! విశ్వాసం, అంకితభావం, సంస్కృతి పవిత్ర సంగమంగా అసంఖ్యాక ప్రజలను సంఘటితం చేస్తూ ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా 2025 మొదలవుతోంది. భారత నిరంతర ఆధ్యాత్మిక వారసత్వ సంపదకు, విశ్వాసం, సామరస్యానికి ప్రతీక మహా కుంభమేళా' అని ప్రధాని నరేంద్ర మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. హిమాలయాల్లోని తమ ఆవాసాల నుంచి నుదుటిపై వీబూదితో సాధువులు, దేశం అంతటి నుంచి మతావలంబీకులు, కేవలం ఆసక్తిపరులు అందరూ ఈ 45 రోజుల మహా కుంభమేళాకు వస్తున్నారు. వివిధ మఠాలకు చెందిన 13 అఖాడాల సాధువులు కూడా మహా కుంభమేళాలో పాల్గొంటున్నారు.



## హుజరాబాద్ ఎమ్మెల్యే అరెస్ట్




**కరీంనగర్ బ్యూరో, తెలంగాణవాణి**

హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్ ఒక మీడియా లైవ్ సమావేశం నుండి బయటికి వస్తుండగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసి వాహనంలో కరీంనగర్ కు తరలించారు. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గరికి వస్తున్నాడు అనే సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్కు చేరుకుంటున్నారు. పోలీసులు భారీ బందోబస్తు లో పాడి కౌశిక్ రెడ్డిని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తెస్తున్నారని సమాచారం.

## మార్గదర్శకాలను జారీ

**హైదరాబాద్: తెలంగాణవాణి:**



రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు(ఆహార భద్రత కార్డులు) మంజూరుపై ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసింది. దీంతో ఇప్పటి వరకు తెల్ల రేషన్ కార్డులు లేనివారికి అవకాశం కలుగుతుంది. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన సిఫార్సులకు లోబడి కొత్త ఆహార భద్రత(రేషన్) కార్డుల జారీకి సంబంధించి అర్హత ప్రమాణాలు, విధానాలు పరిగణలోకి తీసుకోనున్నారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా ఇప్పటి వరకు రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాలను ఆయా జిల్లా కలెక్టర్లు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కమిషనర్‌కు పరిశీలన కోసం పంపిస్తారు.మండల స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపాలిటీల పరిధిలో కమిషనర్లు ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారు. ముసాయిదాజాబితాను గ్రామసభ వార్డులో ప్రదర్శించి చర్చిస్తారు. గ్రామసభ ఆమోదం తదుపరి లబ్ధిదారుల లాగిన్‌లో నమోదుచేసి జిల్లా కలెక్టర్, హైదరాబాద్‌లో అయితే జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు. వారి పరిశీలన తదుపరి ఫైనల్ జాబితాను రూపొందిస్తారు. అర్హత కలిగిన వ్యక్తికి ఒకే ఒక్క అహార భద్రత(రేషన్)కార్డు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆహారభద్రత కార్డుల్లో కుటుంబసభ్యులు చేర్పులు, తొలగింపులు చేసే అవకాశం ఉంటుంది




## కార్టూన్‌వాణి







## ముంగిళ్లలో రంగుల ఆకృతులు

**హైదరాబాద్: తెలంగాణవాణి:**

యుగయుగాలుగా, తరతరాలుగా అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తున్న క్షీర ధార హైందవ సంస్కృతి. ఆ పాల వెల్లువలో పెల్లుబికిన మీగడ తరగలే మన సాంప్రదాయాలు. హైందవ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆచారాలకు 'పండగ కేంద్ర బిందువు, పండుగలు శుభ సూచకాలు. ప్రతి కుటుంబంలో కష్టనష్టాలను మరపించి, నూతనోత్సాహాన్ని కలిగిస్తాయి. పండగలు పురాణేతిహాస, రుతు సంబంధాలు, శీతోష్ణ స్థితుల, సామాజిక జీవన విధానాధారాలుగా ఏర్పడ్డాయి. ప్రతి పండగలో పరమార్థం ఉన్నందునే అవి సాంప్రదాయాలుగా మారాయి. అలంకృత గంగిరెద్దులు, హరిలో రంగ హరీ అంటూ, నడినెత్తి నుండి నాసిక దాకా తిరుమణి శ్రీచూర్ణ పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా, చిందులు తొక్కే హరిదాసులు, అడుగడుగునా ముంగిళ్లలో రంగుల ఆకృతులు, భోగి మంటలు, కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు, బొమ్మల పండుగలతో కలబోసిన గ్రామీణ సుందర మనోహర దృశ్యాలు తెలుగు వారికే ప్రత్యేకమైన సాంప్రదాయ ప్రతీకలు.

# సంక్రాంతి ఆనందంగా జరుపుకోండి

### సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్: తెలంగాణవాణి:**



భోగి, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తీసుకువస్తుందన్నారు. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచటంతో పాటు వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నగదు సాయం, ఆహార భద్రతను అందించే కొత్త రేషన్ కార్డులు, గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని పారిశ్రామిక రంగాలన్నింటా రాష్ట్రం తిరుగులేని పురోగమనం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ప్రజల్లో సంతోషాలు వెల్లవిరియాలి**

పిసీసీ అధ్యక్షుడుఈ సంక్రాంతితో రైతులు, ప్రజలు వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లవిరియాలని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సంక్రాంతి ప్రకృతితో అనుసంధానమైన పండుగఅని, ఆరుగాలం శ్రమించి చేతి కొచ్చిన పంటను చూసి రైతు మురిసిపోయే పండుగ అని తెలిపారు.

### కశ్మీర్‌లో

# జెడ్ మోర్ టన్నెల్ ను

## ప్రారంభించిన ప్రధాని మోడీ

**కశ్మీర్, తెలంగాణవాణి:**

కశ్మీర్‌లో జెడ్ మోర్ టన్నెల్ అందుబాటులోకి వచ్చింది. సోనామార్గ్ టూరిస్ట్ రిసార్ట్‌కు ఏడాది పొడవునా అందుబాటులో ఉండేలా సెంట్రల్ కాశ్మీర్‌లోని గందర్‌బల్ జిల్లాలో 6.5 కి.మీ %గ%-మోర్ సొరంగంను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం ప్రారంభించారు. శ్రీనగర్ లేహ్ మార్గంలో సోనామార్గ్ సమీపంలో ఈ టన్నెల్ ను నిర్మించారు. దీంతో ఇక ఏడాది పొడవునా శ్రీనగర్ నుంచి సోనామార్గ్‌కు కనెక్టివిటీ ఉండనుంది. దీంతో లేహ్ మార్గంలో కొండచరియలు విరిగిపడటం, హిమపాతం ప్రభావిత ప్రాంతాల నుంచి ఎలాంటి ప్రమాదం లేకుండా ప్రయాణించొచ్చు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, సీఎం ఒమర్ అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.



# 4 పథకాలు.. రూ.45వేల కోట్ల ఖర్చు

**సమీక్షాసమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**




**ఖమ్మం బ్యూరో: తెలంగాణవాణి:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించే నాలుగు సంక్షేమ పథకాలకు రూ.45 వేల కోట్ల నిధులను ఖర్చు చేయబోతుందని డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ళకు రూ .22 వేల 500 కోట్లు, రైతు భరోసా పథకానికి రూ. 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.2వేల కోట్లు, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేస్తున్నామ ని అన్నారు. . ఈ నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను పారదర్శకంగా గ్రామసభల్లో ఎంపిక చే యాలన్నారు. ఇందులో ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామసభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని కోరారు. ఇచ్చిన మాట మేరకు దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా రెండు నెలల వ్యవధిలో రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లోకి రూ. 22 వేల కోట్లు జమ చేసినప్పటికీ పెద్దగా ప్రచారం జరగలేదని అన్నారు. ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృథా కాకుండా చూడడం కూడా అంతే కీలకమని తెలిపారు. భూసేకరణ జరిగిన భూములు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు కాకుండా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం అందుతుందని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి రూ.12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశపెట్టారని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన వారి కి సహాయం అందేలా చూడాలని కోరారు ప్రస్తుతం 4 లక్షల 50 వేల ఇండ్లు ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, మహబుబాబాద్ ఎంపి బలరాం నాయక్, ఎంఎల్ఏలు సాంబశివరావు, మాలోతు రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, డాక్టర్ రాగమయి, కోరం కనకయ్య, డాక్టర్ తెల్లం వెంకట్రావ్, పాయం వెంకటేశ్వరు, ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ, భద్రాచలం ఐటిడిఏ. పిఓ రాహుల్, ఖమ్మం జిల్లా పోలీస్ కీషనర్ సునీల్ దత్, కొత్తగూడెం ఎస్‌పి రోహిత్ రాజు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/63127
తెలంగాణ వాణి
మంగళవారం 14-01- 2025

# హైదరాబాదులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

## డీఆర్‌సీకి ముగ్గురు ఎంపీలు ఎందుకు రాలేదు..?

### మరి కొందరు ఎందుకు గైరాజర్ అయ్యారు..?

### అధికారుల నిర్లక్ష్యమా.. పాలకుల పొరబాటా.?

ఎమ్మెల్యే పై ఫిర్యాదుల పర్వం.

గతం నుండే తీరు మార్చుకోలేని ఎమ్మెల్యే

కరీంనగర్ బ్యూరో జనవరి 14 (తెలంగాణ వాణి)

కరీంనగర్ ఆడిటోరియం భవన్ లో కరీంనగర్ ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా కలెక్టర్ తో అభివృద్ధి కోసం రివ్యూ నిర్వహించిన కరీంనగర్ ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 13 మంది ఎమ్మెల్యేలు ,ముగ్గురు ఎంపీలు ,ఇద్దరు ఎమ్మెల్సీలు, నలుగురు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రివ్యూ మీటింగ్ కు హాజరు కావాల్సి ఉండగా కొందరు ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం గమనార్హం. హాజరైన ఎమ్మెల్యేలు, మంత్రుల సమక్షంలో వాగ్వాదం చేసుకుంటూ ఇష్టానుసారంగా ప్రవర్తించడం విడూరం. ఇద్దరు ఎమ్మెల్యేలు అందరి సమక్షంలో వ్యవహరించడం ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, ఉండగా మాట మాట పెరిగి ఇలా వ్యవహరించడం పట్ల సభ్య సమాజానికి ఎమ్మెల్యేలు ఏం తెలియజేయాలని అనుకుంటున్నారని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాజకీయాలంటే రానున్న తరాలకు ఏం నేర్పిస్తున్నారు అని ప్రజలు ఆశ్చర్యపోయారు.

**సాక్షులు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు.**

ఉమ్మడి కరీంనగర్ అభివృద్ధి రివ్యూ మీటింగ్ లో ఇద్దరు ఎమ్మెల్యేలు మాట మాట పెరిగి ఘర్షణలు మొదలై దాడులు జరిగేదాకా వెళ్ళింది. ఇష్టానుసారంగా తిట్టుకున్నారు.ఇరువురు ఎమ్మెల్యేలు తోసుకున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు బహిర్గతంగా తిట్టుకున్నారు. ఎమ్మెల్యేలు ఇద్దరూ దాడికి పాల్పడ్డ సంఘటనకు సాక్షులు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పాలనాధికారులు సాక్షులుగా ఉన్నారు. భారీ బందోబస్తు మధ్య రివ్యూ జరుగుతుండగా ఎమ్మెల్యేలు కొట్టుకోవడం దాకా వెళ్ళిందంటే , భద్రత ప్రజాస్వామ్యం లో ఎలా ఉందో కరీంనగర్ రివ్యూ మీటింగ్ లో కళ్లకు కట్టినట్లు ప్రజలందరూ చూశారు. ఎమ్మెల్యేల పరిస్థితి ఇలా ఉంది అంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు బహిరంగంగా చర్చించు కుంటున్నారు.



**ఎమ్మెల్యే పై ఫిర్యాదుల పర్వం.**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదుల పర్వం కొనసాగుతుంది. కరీంనగర్ రివ్యూ మీటింగ్ లో జరిగిన ఘటన నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. గంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం నాపై అసభ్యంగా ప్రవర్తించాడు అంటూ ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడంతో మొత్తం మూడు ఫిర్యాదులు రావడంతో పోలీసులు కేసు చేసి అరెస్టుకు రంగం సిద్ధం చేశారు.

**గతం నుండే తీరు మార్చుకోలేని ఎమ్మెల్యే.**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్న విషయం అందరికీ తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో కరీంనగర్ జెడ్పీ చైర్మన్ మీటింగ్ అవమానించినట్లు వార్తలు చెక్కర్లు కొట్టాయి. ఎన్నికల్లో గెలవడానికి కుటుంబ సభ్యులతో ఓడిపోతే కుటుంబం అంతా ఆత్మహత్య చేసుకుంటామని వార్తల్లో నిలిచారు. సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ చేసిన సంగతి తెలిసిందే.కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ,టీఆర్ఎస్ పార్టీ నాయకులపై రాళ్లు ఇస్రాడంటూ వార్తల్లో నిలిచారు. అనంతరం పార్టీ మారి బిఆర్ఎస్ పార్టీలో మొదటినుండి నాయకుల కన్నా భిన్నంగా కాంట్రవర్సీ పెట్టింది పేరుగా వార్తల్లో నిలుస్తాడు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అంటే మీడియాని తన వైపు తిప్పుకోవడంలో తనదైన శైలిని ఉపయోగిస్తాడు. ఎమ్మెల్యే పై ఇప్పటికే చాలా కేసులు ఉన్న విషయం తెలిసిందే. మాజీ మంత్రి ఈటల రాజేందర్ పార్టీ వీడడంతో అప్పటినుండి పాడి కౌశిక్ రెడ్డి పార్టీలో చేరి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ఎప్పుడు వెంటే ఉంటాడు. వార్తల్లో నిలుస్తాడు.

**హైదరాబాదులో ఎమ్మెల్యే అరెస్ట్.**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్ ఒక మీడియా లైవ్ సమావేశం నుండి బయటికి వస్తుండగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసి వాహనంలో కరీంనగర్ కు తరలించారు. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గరికి వస్తున్నాడు అనే సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్కు చేరుకుంటున్నారు. పోలీసులు భారీ బందోబస్తు లో పాడి కౌశిక్ రెడ్డిని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తెస్తున్నారని సమాచారం.

## హుజురాబాద్ ఎమ్మెల్యేపై కేసు నమోదు



కరీంనగర్ :తెలంగాణ వాణి క్రైమ్ విలేఖరి:

హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ పై కరీంనగర్ ఒకటవ పోలీస్ స్టేషన్లో మూడు కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమీక్ష సమావేశంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ దురుసుగా కౌశిక్ రెడ్డి ప్రవర్తించారని ఎమ్మెల్యే పిఏ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేశారు.అలాగే గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తనను సమావేశం వద్ద అడ్డుకున్నారని ఇచ్చిన ఫిర్యాదు పై మరో కేసు నమోదు అయింది. దీంతోపాటు ఆర్డీవో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గందరగోళం సృష్టించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంకొక కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే పై వేర్వేరుగా మూడు కేసులు నమోదు చేశారు.

## పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవి తక్షణమే రద్దు చేయాలి

### స్పీకర్ కు విజ్ఞప్తి చేసిన జువ్వాడి కృష్ణారావు




కోరుట్ల ఆర్ సి జనవరి 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇతర అధికారులపై దౌర్జన్యం చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దుచేసి మరే ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు నిన్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్ పై దౌర్జన్యం చేసిన టువంటి హుజురాబాద్ ఎమ్మెల్యే కు రాజకీయ పరిజ్ఞానం లేదని అతను అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో శాసన సభ్యుల కు మాట్లాడే అవకాశం ఉంటుందని అభివృద్ధిని సమీక్ష చేసే అవకాశం ఉంటుందని కానీ అతను ఏ పార్టీకి చెందిన వ్యక్తి అతనికి మైకెందుకు ఇచ్చారు అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అనడం దౌర్జన్యం చేయడం అతనికి మైకెందు ఇచ్చారని అనడం విడ్డూరంగా ఉందని కనీస పరిజ్ఞానం కూడా లేనటువంటి వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని అన్నారు డిడిఆర్సి సమావేశంలో అభివృద్ధి విషయాలపై సమీక్ష చేయాలని కానీ పలానా రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తికే పలానా రాజకీయ పార్టీ శాసనసభ్యుడికిమాత్రమే మైక్ ఇవ్వాలని ఎక్కడ ఉండదని ఈ మాత్రం జ్ఞానం లేని వ్యక్తి శాసనసభ్యుడు గా అనర్హుడని ఇతను శాసనసభ్యుడు గా కాకుండా వీధి రౌడీ గా ప్రవర్తిస్తు న్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు.హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికల్లో అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కోవర్ట్ రాజకీయాలు నేరపి టిఆర్ఎస్ లో ఎమ్మెల్సీ పదవి పొందినటువంటి కౌశిక్ రెడ్డి విషయం ప్రజలందరికీ తెలుసని 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ లో పోటీ చేస్తూ తనకు ఓటు వేయకపోతే తాను తన కుటుంబ సభ్యుల ఆత్మహత్య చేసుకుంటామని నియోజకవర్గ ప్రజలను బ్లాక్ మెయిల్ చేశాడని ఈ విషయంలో కేసు నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఉపాధ్య క్షులు ఎం ఏ నయిం జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ ఏలేటి మహిపాల్ రెడ్డి జిల్లా మైనారిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం ఏ వసి ఉర్ రహమాన్ తెడ్డు విజయ్ షకీల్ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ పసుల కృష్ణప్రసాద్ చిట్యాల లక్ష్మీ నారాయణ ముక్కెర లింబాద్రి ఎం డి సోహైల్ ఎం డి రియాజ్ ఎం డి వసీద్ ఎం డి అయూబ్ ఎల్లల వెంకట్ రెడ్డి బుస రాజేశ్వర్ సారు సురేష్ సురకంటి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్వయంభూ రాజరాజేశ్వర ఆలయం లో గోదాదేవి -రంగనాయక స్వామి కళ్యాణం.



పెగడపల్లి :జనవరి 13(తెలంగాణ వాణి ప్రతినిధి )

సోమవారం రోజున ఉదయం. 09-30.గంటలకు గోదాదేవి కళ్యాణం బ్రాహ్మనోత్తములచే శాస్త్రోంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవం లో ఆలయ కమిటీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాంచంద్రం, వైస్ చైర్మన్ గర్వందుల శేఖర్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు . అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## రాజగోపురం పైన ప్రతిష్టించు దేవత విగ్రహాలకు విరాళం అందజేత.

పెగడపల్లి:జనవరి 13(తెలంగాణ వాణి ప్రతినిధి )

పెగడపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణములో నిర్మాణం జరుగుచున్న రాజగోపురం పైన ప్రతిష్టించు దేవతా విగ్రహాల నిమిత్తం ఈరోజు పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన.శ్రీ ఉప్పు రవీందర్ - మమత దంపతులు గారి కుమారుడు,కూతురు.సాయి రిత్విక్, సాయిరిశిక గార్లు రూ.లు.25,000.,విరాళం సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.వారికి వారి కుటుంబ సభ్యులకు స్వామి వారి కరుణాకటాక్షములు,కలగాలని కోరుకుంటూ,ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## సంస్కృతి మేళవించే పండుగ సంక్రాంతి

**- ఆర్డీవో మధుసూదన్.**

**- సీనియర్ సిటీజేన్ల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు.**

జగిత్యాల: జనవరి 13,(తెలంగాణ వాణి ప్రతినిధి)

మన సంస్కృతి,సంప్రదాయాల మేళవించే పండుగ సంక్రాంతి అని జగిత్యాల డివిజన్ ఆర్డీవో పి.మధుసూదన్ అన్నారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి,సంక్రాంతి పండుగల సందర్భంగా గత వారం రోజులుగా ముగ్గుల పోటీలు,వేగపు నడక,చదరంగం,క్యారం పోటీలు ,వయోవృద్దుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కౌన్సెలింగ్ కేంద్రం ఆవరణలో పోటీల్లో గెలిచిన విజేతలకు,విశిష్ట సీనియర్ సిటీజెన్లకు,మహిళలకు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నాటి కాలపు ఆత్మీయతలను,అనుబంధాలను పెంచడానికి సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించడం ఆదర్శనీయమన్నారు .సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తుండడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఐ.సి.ఐ.సి.ఐ.బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ శ్రావణి,పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ ఆలేఖ్య,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,రాజ్ గోపాల చారి,బి.కరుణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి జి.రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కోశాధికారి వి.ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.స్వామి,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు దేవా రెడ్డి,మేడిపల్లి అధ్యక్షుడు గోవర్ధన్ రావు,కథలపూర్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు,కార్యదర్శి అల్లూరి బాపు రెడ్డి, మహిళా జేఏసి నాయకురాళ్లు గంగం జలజ,సింగం పద్మ,బక్కశెట్టి లక్ష్మి,సీనియర్ సిటీజేన్స్ నాయకురాళ్లు విజయ లక్ష్మి, దేవేంద్రమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గోదారంగనాథుల కల్యాణోత్సవం



రాయికల్:జనవరి 13 (తెలంగాణ వాణి):

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథుల కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ధనుర్మాసంలో చివరి రోజు సోమవారం నాడు (భోగిపండుగ) సన్నాయి మంగళ వాయి ద్యాలతో, మండల నలుమూలల నుంచి వచ్చిన భక్తులు గోవిందా! జై శ్రీమన్నారాయణ! అంటూ నామస్మరణ చేస్తుండగా ఆలయ అర్చకులు జగన్మోహనాచార్యులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ గోదారంగనాథ స్వామి వార్ల కళ్యాణం వైభవంగా, కన్నులపండుగగా జరిగింది. కళ్యాణ అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునాథ్,మాజీ సర్పంచ్ సామల లావణ్య,మాజీ ఎంపిటిసి కొమ్ముల రాధ,మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి,కొల్లూరి వేణు, ఆలయ కమిటీ సభ్యులు,విజయలక్ష్మి,శ్రావణి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం



మల్లాపూర్:జనవరి13 మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గోదా రంగనాయకుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి అభిషేకాలు,అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదారంగ నాయకుల కళ్యాణాన్ని శ్రీమన్ మాధవాచారి చేతుల మీదుగా జరుపగా తలంబ్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ తీసుకువచ్చారు. అంగరంగ వైభవంగా జరిగిన గోదారంగా కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ పై కౌశిక్ వాఖ్యలు సరికాదు



రాయికల్: జనవరి 13 (తెలంగాణ వాణి):

రాయికల్ పట్టణంలోని జెవిసి ప్రెస్ క్లబ్ లో రాయికల్ మండలానికి చెందిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుదారులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రవిందర్ రావు మాట్లాడుతు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై పాడి కౌశిక్ రెడ్డి అనుచితంగా వ్యవహరించడం పరుష పదజాలంతో మాట్లాడాన్ని త్రీవంగా ఖండించారు.సాటి ఎమ్మెల్యే పట్ల గుండాయిజం ప్రదర్శిస్తున్న తీరును పట్ల ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని,సంజయ్ కుమార్ ఎదుగుదలను ఓర్వలేక పోతున్నారని అన్నారు.మున్సిపల్ చెర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు ఎమ్మెల్యేల మంత్రులు అధికారుల పక్షంలో ఎమ్మెల్యే సంజయ్ పై దాడి చెయ్యడం పట్ల చట్ట పరంగా చర్యలు తీకోవాలని అన్నారు.

కోల శ్రీనివాస్ మాట్లాడుతు జగిత్యాల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పై దాడి చెయ్యడం వ్యతిరేకిస్తున్నామని ప్రతి సారి ఉనికి కోసం కౌశిక్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె రాజారెడ్డి,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు రవిందర్ రెడ్డి, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, సామల్ల శ్రీనివాస్, బెజ్జంకి మోహన్,పల్లికొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి పై స్పీకర్ కు ఫిర్యాదు

జగిత్యాల: జనవరి 13,(తెలంగాణ వాణి ప్రతినిధి)



హుజురాబాద్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి తనను అసభ్య పదజాలంతో దూషించారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్లో జరిగిన ఘటనపై మూడు కేసులు నమోదు కాగా కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శాసనసభ స్పీకర్ ను హైదరాబాద్ లో నేరుగా కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## మల్లాపూర్ ఎస్సైని సన్మానించిన ఆర్.ఎం.పి పిఎంపి వైద్యుల బృందం



మల్లాపూర్:జనవరి13

కొద్దిరోజుల క్రితం మల్లాపూర్ పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చిన సోమవారం మల్లాపూర్ మండల ఆర్.ఎం.పి,పీఎంపీ వైద్యులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్ఎంపి, పీఎంపీ మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రభాకర్,మాజీ మండల అధ్యక్షుడు గుండా నరేందర్, పల్లికొండ శ్రీనివాస్, శంకర్,రాకేష్,రాజేష్, తోకల రాజుతోపాటు పలువురు ఆర్ఎంపిటిఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## ప్రెస్ మీడియా' క్యాలెండర్ ఆవిష్కరణ




కోరుట్ల ఆర్ సి జనవరి 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధి వార్త పత్రిక సంస్థల ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సోమవారం 'ప్రెస్ మీడియా' దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్ పల్లి డి ఎస్పి అడ్లూరు రాములు స్థానిక సిఐ సురేష్ బాబు తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని, పాత్రికేయు లు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తూ, వాస్తవాలను వెలుగు లోకి తీసుకురావాలని కోరారు. 'ప్రెస్ మీడియా' దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో 'ప్రెస్ మీడియా' రిపోర్టర్ నజీబ్ ఉల్లా తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## జంగార్బాడి శ్రీ మరిగమ్మ మోతిమాత అమ్మను

### దర్శించుకున్న సిద్దం.ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్/మొగుడంపల్లి: జనవరి13(తెలంగాణ వాణి ప్రతినిది)

జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని మొగడం పల్లీ మండలం ఉప్పర్పల్లి తండా/ జంగార్బాడి శ్రీ మరిగమ్మ మోతిమాత అమ్మ వారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి మరియు మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్,ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ సిడిసి చైర్మన్,కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు,మాజీ యం.పి.పిలు,మాజీ మొగడం పల్లీ కో ఆప్షన్ మెంబర్,మాజీ జెడ్పీటీసీ లు,మాజీ యం.పి.టి.సిలు,మాజీ సర్పంచ్ లు,యూత్ కాంగ్రెస్ మరియు యన్.యస్.యూఐ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భోగి సందర్భంగా ముగ్గుల పోటీల నిర్వహణ



మల్లాపూర్:జనవరి13 మండలంలోని ముత్యంపేటలో సోమవారం భోగి పండుగ పురస్కరించుకొని గ్రామానికి చెందిన గుర్రపు రాజా గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించినారు. దాదాపు 20 మంది ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు.

## వేంపేట లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం



మెట్‌పల్లి: జనవరి 13

మండలంలోని ఏం పేట దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం గోదా రంగనాయకుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితుడు వామనాచారి చేతుల మీదుగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ నాయకుడు సురభి నవీన్, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి,ఏలేటి ముత్యంరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులే కాక చుట్టుపక్కల గ్రామాల వారు కూడా వచ్చినారు.అనంతరం అన్న ప్రసాదాన్ని భక్తులు స్వీకరించడం జరిగింది.

## చిన్నారుల భోగి సంక్రాంతి వేడుకలు



ధర్మారం: జనవరి 13 (తెలంగాణ వాణి విలేఖరి)

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో సోమవారం ఉదయం వీధిలోని చిన్నారులందరూ పోగై భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలు చేసుకున్నరు. అనంతరం చిన్నారులు నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఒకరికి ఒకరు సంక్రాంతి భోగి శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.

## పండుగ పూట ఆర్టీసీకి తప్పిన పెను ప్రమాదం.



కోహెడ:జనవరి 13(తెలంగాణ వాణి విలేకరి)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ శివారులో పండుగ పూట పెను ప్రమాదం తప్పింది. ఎదురుగా వచ్చిన లారీని తప్పించబోయి ఆర్టీసీ బస్సు రోడ్డు కిందకి దూసుకెళ్లి పక్కకి ఒరిగిపోయింది.వెంటనే అప్రమత్తమై డ్రైవర్ బ్రేక్ వెయ్యడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది.బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 20 మందికి పైగా ప్రయాణికులు సురక్షితంగా బయటకు దిగారు. ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తతోనే ప్రమాదం నుండి బయటపడ్డామని ప్రయాణికులు తెలిపారు.సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పనులు జరుగుతుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.కనీసం రోడ్డుకి ఇరువైపులా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకుండానే పనులు చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## చాడ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ



కోరుట్ల ఆర్ సి జనవరి 13 (తెలంగాణ వాణి ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలన మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీ య నేత చాడ వెంకటరెడ్డి ఏఐటీయూసీ బీడీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు సోమవారం రోజున బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం సమావేశము కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి ప్రభాకర్ భవన్ లో జరిగింది ముందుగా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం నేతలు మాట్లాడు తూ దివంగత కార్మిక సంఘ జాతీయ నేత సి ప్రభాకర్ స్థాపించిన బీడీ కార్మిక సంఘం పుట్టిన కోరుట్ల లోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహాసభలు జరగటం కార్మిక వర్గ చైతన్యం నాకు ప్రతిరూప మన్నారు 100 ఏళ్ల చరిత్ర కలిగిన బీడీ పరిశ్రమలో ఆరు లక్షల మంది బీడీ కార్మికులు తెలంగాణ ఉమ్మడి జిల్లాలలో తన యొక్క సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలో ఈ మహాసభలు జరగటం అనేక చర్చలు జరుపుటకు నిలయముగా పేర్కొన్నారు ప్రధానంగా బీడీ పరిశ్రమపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా బడ్జెట్ కేటాయించ లేదని మరి ఎందుకు జీఎస్టీ పనులు విధిస్తున్నారని పేర్కొన్నారు ఈ జీఎస్టీని బీడీ పరిశ్రమపై రద్దు చేయాలని బీడీ కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేసి దేశవ్యాప్తంగా ఒకే విధంగా కూలి చెల్లించాలని నెలలో 26 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన పేద బీడీ కార్మికులకు ఇల్లు కట్టించి ఇవ్వాలని ఈపీఎఫ్ సంస్థలో బీడీ కార్మికులు రాజీనామా రిటైర్మెంట్ అనంతరం కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు నుండి 6000 రూపాయలకు పెంచాలని బీడీ కార్మిక సంక్షేమ పథకాలు గతంలో మాదిరిగా కొనసాగించాలని బీడీ కార్మికుల కూలీ డబ్బు బ్యాంకు ఖాతాలో కాకుండా కార్మికుల చేతికి ఏజెంట్ల ద్వారా ఇవ్వా లని బీడీ కార్మికులకు ఇచ్చే జీవన భృతిని 2016 నుండి 4000 రూపాయలకు పెంచు తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీని అమలు చేయాలని కార్మికులకు అలాగే సొంత స్థలం ఉన్న పేద వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని తదితర డిమాండ్ల సాధన కొరకు ఈ మహాసభలలో చర్చించి అమలు చేయు విధంగా తీర్మానాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామని అలాగే భవిష్యత్తు పోరాటాల కార్యక్రమాలను రూపొందిస్తామని ఈనెల 30 లా కోరుట్లలో భారీ ప్రదర్శన బహిరంగ సభ 31న ప్రతినిధుల మహాసభలు జయప్రదం చేయుటకు కార్మికులు, బీడీ పరిశ్రమ ఆధిపతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ మహా సభలలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నరసింహారావు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం ఉమ్మడి ఐదు జిల్లాల నుండి రెండు వేల మంది ప్రతినిధులు పాల్గొంటా రని తెలిపారు కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ వరంగల్ మెదక్ ఉమ్మడి ఐదు జిల్లాల నుండి రాష్ట్ర అధ్య క్షులు బి గోవర్ధన్ ఎండి మౌలానా ముక్రం కాసిం కె.వి అనసూయ కొక్కుల శాంత కే గోదావరి అజ్జ వేణు అయ్యవార్ల లక్ష్మణ్ తోట బిక్షపతి

## ట్రాఫిక్,రోడ్డు నిబంధనలపై అవగాహన



కోహెడ:జనవరి 13(తెలంగాణ వాణి విలేకరి)

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సిబ్బందితో కలిసి సిద్దిపేట జిల్లా కోహెడ ఎస్ఐ అభిలాష్ పెద్ద సముద్రాల గ్రామంలో గ్రామ ప్రజలకు యువకులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు.ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు.త్రిబుల్ రైడింగ్ చేయవద్దని,మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని,వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి.

### కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.



గోదావరిఖని: జనవరి,13(తెలంగాణ వాణి విలేకరి)

సంక్రాంతి పండగ కోసం పట్నం నుండి ఇంటికి తిరిగి వస్తుండగా కారు ప్రమాదంతో ఆ ఇంట విషాదం నెలకొంది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని అంబేద్కర్ నగర్ కు చెందిన గిన్నారపు సతీష్ కుటుంబం హైదరాబాద్ లో ఓ ఫంక్షన్ కు అటెండ్ అయి తిరిగి వస్తుండగా ఆదివారం అర్ధరాత్రి ఖనిలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మరో 10 నిమిషాల్లో ఇంటికి చేరుకోవాల్సి ఉండగా రోడ్డు ప్రమాదం లో సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా అతని 11 నెలల కొడుకు చికిత్స పొందుతూ మృతి చెందారు. సతీష్ భార్య, చెల్లెలు, బావకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. సంక్రాంతి వేడుకలు జరుపుకునేందుకు ఇంటికి వస్తుండగా ప్రమాదం జరగడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సతీష్ సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 11 ఏ గనిలో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇంటి పెద్ద దిక్కు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అంగరంగ వైభవంగా గోదా రంగనాదుల కళ్యాణం!



రాజాపేట/జనవరి13(తెలంగాణ వాణి విలేకరి)

రేణిగుంట రాజపేట సరిహద్దు లోనూతనంగా నిర్మించిన శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజున గోదా రంగనాదులతెలంగాణ తిరు కల్యాణోత్సవం అంగ రంగ వైభవంగా కన్నుల పండుగగా భక్తుల సందడితో వైభవంగా చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు దేవాలయ పూజారులు చుట్టుముట్టు గ్రామాల భక్తులు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బీ ర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## కికెట్ టోర్నమెంట్

హుస్నాబాద్ జనవరి 13 (తెలంగాణ వాణి ఆర్.సి)

హుస్నాబాద్ పట్టణంలో సబ్ సబ్ స్టేషన్ పక్క గ్రౌండ్ లో హుస్నాబాద్ ప్రీమియం లీగ్ (హెచ్ పి ఎల్ ) ఆధ్వర్యంలో 20-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి మ్యాచ్ బీబీజే, వినోద్ 11 జట్ల మధ్య మ్యాచ్ ని హుస్నాబాద్ మునిసిపల్ ఛైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కు శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ లు గోవిందు రవి, మ్యాదరబోయిన వేణు, టోర్నమెంట్ నిర్వాకులు ఘనంగా ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ కి సహకరించి ప్రథమ బహుమతి గాను 15,000 కర్ణకంటి మంజులరెడ్డి, ద్వితీయ బహుమతి గాను 10,000 అక్కు శ్రీనివాస్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ స్పాన్సర్ కు 5,000 రూపాయలు గోవిందు రవి అందజేయనున్నారు. ఇట్టి పోటీలకు గ్రౌడ్ కు వాటర్, గ్రౌండ్ చదును చేయుటకు సహకారాన్ని అందించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న కు హుస్నాబాద్ మునిసిపల్ తరుపున టోర్నమెంట్ నిర్వాకులు, క్రీడకారులకు ధన్యవాదము లు తెలిపారు.వారు మాట్లాడుతూ క్రీడకారులు క్రీడా స్ఫూర్తి ని పదర్శిస్తూ, క్రికెట్ లో బాగా రాణించి భవిష్యత్తు లో జిల్లా, రాష్ట్ర స్థాయి ఆడాలని అన్నారు. క్రీడాకారులకి క్రీడల పరంగా తమ వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. టోర్నమెంట్ కు, సంక్రాంతి పండుగకు గ్రౌండ్ కు సహకరించిన కవ్వ వేణు గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.నిర్వహకులు ఠాకూర్ దిలీప్ సింగ్, చల్ల రాకేష్, దొడ్ల శ్రీధర్ ,ఎగురి రవి, ఠాకూర్ మని, అంపర్లు గా జాల శ్రీనివాస్, సుంకరి శ్రీకాంత్, గ్రామస్తులు, నియోజక వర్గ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కౌన్సిల్ మెంబర్ గా రావుల వేణు నియామకం



హుజురాబాద్ జనవరి 13

తెలంగాణ వాణి విలేఖరి

హుజురాబాద్ బిజెపి సీనియర్ నాయకులు రావుల వేణు బీజేపీ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి బీజేపీ పార్టీని మరింత ముందుకు తీసుకుపోవడానికి ఎల్లవేళలా నావంతు కృషి చేస్తానని నా మీద నమ్మకంతోనే నాకు జిల్లా కౌన్సిల్ మెంబర్ గ నియమకానికి సహకరించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి గారికి జిల్లా పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## మంద జగన్నాథం మృతి బాధాకరం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ



డిండి జనవరి 13

( తెలంగాణ వాణి ప్రతినిధి )

నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆదివారం నిమ్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చనిపోయారు.సోమవారం డిండి పట్టణ కేంద్రంలో డిండి మండల కమిటీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు,దేశ రాష్ట్ర రాజకీయాలలో మచ్చలేని మాదిగ బిడ్డ గా గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు,మాదిగ జాతికి ఆయన ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు,అణగారిన వర్గాల ప్రజల కోసం పార్లమెంట్లో పలుమార్లు పేద ప్రజల పక్షాన కృషి చేశారని అన్నారు, ఆయన మరణం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరనిలోటు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు కంపల్లి హుస్సేన్ మాదిగ, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంతుక లింగం,దేవరకొండ నియోజకవర్గ మాదిగ జర్నలిస్టుల ఫోరం కన్వీనర్ ముడి శ్రీను మాదిగ డిండి మాజీ ఎంపిటిసి సభ్యులు సుందరమ్మ మాదిగ, సామాజిక నేత శ్రీను, జర్నలిస్టుల పోరం డిండి మండల అధ్యక్షులు లింగమయ్య, మాదిగ జర్నలిస్టుల పోరం డిండి మండల కన్వీనర్ పేర్ల మహేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, బాలయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం

కోరుట్ల టౌన్ డిసెంబర్13 (తెలంగాణ వాణి)

కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజున శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగినది. అర్చకులు బీర్నంది నరసింహ చారి, శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఉదయం ఆలయాన్ని పూలు ముగ్గుల తో అలంకరించి మండపం వేసి తిరుప్పావై సేవా కార్యక్రమం నిర్వహించి అనంతరం కళ్యాణ మహోత్సవం జరిపారు.ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇట్టి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు దంపతులు,మాజీ ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు కోలాటం ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయా ఈఓయం.విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ వి.నర్సయ్య, కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్,పుప్పాల ఉమాదేవి ప్రభాకర్,శీలం జయలక్ష్మి వేణుగోపాల్,ఏంబెరి నాగభూషణం మాజీ ధర్మకర్త నర్సయ్య,జక్కుల ప్రసాద్ తో పాటు వెంకటేశ్వర భజన మండలి,భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారామలయంలో గోదాదేవి కల్యాణం

సీతారామ ఆలయంలో గోదాదేవి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగినది.ఆలయ అర్చకులు శివ,ఆలయ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ముందుగా ఆలయంను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ గోదాదేవి కళ్యాణం ఘనంగా జరిపారు.అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు కళ్యాణ మహోత్సవం లో భాగంగా అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వనతడుపుల మురళి, ఉపాధ్యక్షులు పాయికరి రవీంధర్, ప్రధాన కార్యదర్శి అడువాల ప్రభాకర్,సహాయ కార్యదర్శి చిద్రాల రాము,కోశాధికారి గడ్డం రాజేంద్రప్రసాద్,సాంస్కృతిక కార్యదర్శి కటకం సునీల్,ఆలయ కార్యవర్గ సభ్యులతో పాటు భక్తులు పొలాస రామాంజనేయులు, మనోజ్,భీమనాతి తి రవి,ఇల్లుటపు రాజేష్,జడల సమ్మయ్య,కోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భోగీ అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు తేవాలి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



మెదక్ / నర్సాపూర్/ జనవరి13

(తెలంగాణ వాణి ప్రతినిధి)

తెలుగు ప్రజలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి భోగి పండుగ మనందరి జీవితాల్లో భోగ-భాగ్యాలను తీసుకురావాలిసంక్రాంతి పండుగ రోజున ముగ్గుల్లాగా మన జీవితంలో సంతోషం వెల్లివిరియాలి ,కనుక పడుగ మనం కనేటటువంటి కళలను సాకారం చేయాలిఅందరికీ భోగి..సంక్రాంతి, కనుమ పర్వదిన శుభాకాంక్షలు అని సునితారెడ్డి చెప్పారు

## చిలుక జోష్యమే ఆధారం



ధర్మారం :జనవరి 13

(తెలంగాణ వాణి విలేకరి)

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో ప్రతి మంగళవారం రోజున చిలుక జోస్యం చెప్పించుకుంటే ఎలాంటి సమస్యలైనా తీరుతాయని అది ఎంతటిదైనా పరిష్కారానికి చిలుకమ్మ మార్గదర్శకం చూపిస్తుందని చిలక జ్యోతిష్కుడు అంటున్నాడు. ధర్మారం మండల కేంద్రంలో జరిగే కూరగాయల సంతకు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలు చిలుక జోష్యం పై నమ్మకం ఉన్న వారు తమ యొక్క కుటుంబ సభ్యుల బంధువుల సమస్యలను పిల్లలకు వివాహాలు జరగకపోవడానికి చిక్కులను చిలుక జోష్యంతో తెలుసుకొని సమస్యను పరిష్కరించుకునే మార్గాన్ని తెలుసుకొని అనుసరిస్తారని చిలుక జోష్యంతో కుటుంబ పోషణ జరుగుతుందని జ్యోతిష్కుడు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

## పోగొట్టుకున్న ఫోన్ ను బాధితురాలకు అప్పగించిన టేకుమట్ల పోలీసులు



టేకుమట్ల , తెలంగాణ వాణి విలేఖరి

టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన ఆజ్మీర్ రజిత ఫోన్ ఎక్కడో పడిపోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సిఈఐఆర్ యాప్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయగా వరంగల్లో ఒక వ్యక్తి వాడుతున్నట్లు తెలుసుకున్న పోలీస్ సిబ్బంది వరంగల్ పోలీసుల సహకారంతో ఫోను వాడుతున్న వ్యక్తి వద్దనుండి ఫోన్ స్వాధీనం చేసుకొని టేకుమట్ల పోలీస్ శాఖకు అందజేశారు ఫోన్ గుర్తించి ఆదివారం బాధితురాలు అజ్మీర రజితకు ఎస్సై ప్రసాద్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి, మల్లయ్య కానిస్టేబుల్ రామకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్న దొంగతనానికి గురైన అట్టి ఫోన్ వివరాలను సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని అన్నారు దీని ద్వారా ఫోను దొరికే అవకాశం ఉంటుందని. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలీసులకు రజిత కృతజ్ఞతలు తెలియజేశారు



## సంక్రాంతి శుభాకాంక్షలు
### మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి

భీమదేవరపల్లి: తెలంగాణ వాణి )

ములుకనూర్ సహకార గ్రామీణ పరపతి సంగం అధ్యక్షులు, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మండల ప్రజలకు, బ్యాంకు సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. రైతులు పండించిన ధాన్యం మనందరికీ అన్నదాతగా నిలుస్తుందన్నారు .ఈ శుభ సందర్భంలో, మీ పొలాలు సమృద్ధిగా, పాడి పంటలతో, మీ ఇంటిలో ఆనందం, శాంతి శ్రేయస్సుతో నిండి ఉండాలన్నారు. ఈ సంవత్సరం జరుపుకునే సంక్రాంతి పండుగ మీ శ్రమకు, నిబద్ధతకు మీ జీవితాలు సిరి సంపదలను ఆనందాన్ని పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు . ఈ సంక్రాంతి మీ పంటలు పండుగలుగా మారి, మీ జీవితంలో వెలుగులు నింపాలని, విజయవంతమైన సంవత్సరం కావాలని కోరడమైనది.

## కుందనపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడి గా పోన్నం చంద్రయ్య



టేకుమట్ల జనవరి 13 తెలంగాణ వాణి విలేఖరి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ తెలిపారు కుందన పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పోన్నం చంద్రయ్యఉపాధ్యక్షులు గా, మాస్కుల రాజయ్య, గుజ్జుల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు: పెరల రాజేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి: బోనల సాగర్, సహాయ కార్యదర్శి : నడిగోటీ రాజయ్య, కోశాధికారి బీ అబ్బ కుమార్ ప్రచార కార్యదర్శి: జూజిరి కుమార స్వామి, ముఖ్య సలహాదారు: పర్ణంది పైడి, దొమ్మటి ఓదెలు, జంగిలి లక్ష్మణ్ రావ్, ఎండి అంకుష్, బోనల నర్సయ్య, వేల్పుల సమ్మయ్య, ఈ సందర్భంగా కుందనపల్లి గ్రామ శాఖ నూతన అధ్యక్షుడు పోన్నంచంద్రయ్య మాట్లాడుతూ తన ఎన్నిక కు సహకరించిన మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు, తన మీద నమ్మకంతో నా ఎన్నికను ఏకగ్రీవం చేసిన గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ మారం లింగారెడ్డి, మాజీ ఎంపిపి బందెల నరేష్, గువ్వడి లక్ష్మణ్, యూత్ నాయకులు మేకల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, ఎండీ సలీం, బోనల సతీష్, జంగలపల్లి రమేష్, పంజాల రాకేష్, నడిగొటీ సంపత్, గ్రామ బీ అర్ ఎస్ పార్టి ముఖ్య కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్స్ టిషర్ట్
### మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు దంపతులు



టేకుమట్ల జనవరి 13 తెలంగాణ వాణి విలేఖరి

టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న టేకుమట్ల రామకృష్ణపూర్(%%) టీం సభ్యులకు బి అర్ ఎస్ పార్టి టేకుమట్ల మండల ముఖ్య నాయకులు మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు దంపతులు క్రికెట్ క్రీడాకారులకుస్పోర్ట్ టిషర్ట్ అందజేశారు, అనంతరం మాజీ ఎంపీటీసీ అది సునీత రఘు దంపతులు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, వారు తెలిపారు క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకొని ముందుకు సాగాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొడ్డు సదానందం , టేకుమట్ల టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి, తుమ్మల నాగరాజు, మచ్చ రాజయ్య, రాం కుమార్ స్వామి, రాములు ప్రభాకర్, గ్రామస్తులు క్రీడాకారులు మేకల అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## భోగి సంక్రాంతి ముగ్గుల పోటీలు



టేకుమట్ల జనవరి 13 తెలంగాణ వాణి విలేఖరి

టేకుమట్ల మండలంలో ని పంగిడిపల్లి గ్రామంలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు సంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లులతో సంక్రాంతి పండుగకు కొత్త శోభ వర్ణ శోభితమైంది ఆడపడుచులు మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ముగ్గులు వేసేందుకు ముందుకు వచ్చి ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేశారు ముత్యాల ముగ్గులు బొమ్మల కొలువులు పిండి వంటల గుమగుమలతో పాటు ఆకాశంలో పతంగులతో ఊరంతా భోగి పండుగ వేళ ముగ్గులతో సందడి నెలకొంది సంక్రాంతికి ఘనంగా స్వాగతం పలుకుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్నరు అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన ఆడపడుచులకు వెలిశాల నవ చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాం మధు ముఖ్య అతిథిగా విచ్చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు సాంప్రదాయనికి ప్రతీకగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





కమలాపూర్ ,
తెలంగాణ వాణి ప్రతినిధి

మహిళల్లో ఉండే సృజనాత్మకతను శక్తిని వెలికితీయడం కోసమే ముగ్గుల పోటీ అని కమలాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తౌటమ్ ఝూన్సీ రాణి రవీందర్ అన్నారు. కమలాపూర్ మండల పరిధిలోని దేశరాజు పల్లి గ్రామంలో ఆరె తెలంగాణ జర్నలిస్టుల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఉదయం దిన పత్రిక ఎడిటర్ కోల దామోదర్ రావు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తౌటం ఝూన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పండుగలు సాంప్రదాయాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేయడం ఆనందించదగిన విషయమని అన్నారు. అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ) గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి మాట్లాడుతూ మహిళల్లో ఉండే సృజనాత్మక శక్తిని బయటికి తీసే కార్యక్రమమే ముగ్గుల పోటీ అని ఆకాశంలో ఉన్న చుక్కల్ని దగ్గర చేయడానికి ఆ దేవుడికి కూడా సాధ్యపడలేదని అలాంటిది మహిళలు నేలపై చుక్కల్ని ఒకే దగ్గర చేర్చి అందమైన ముగ్గులు వేయడం అనేది వారికే సాధ్యమని,అన్నారు. అలాగే మహిళలు వంటింటికి పరిమితం కాదని, ప్రస్తుత రోజుల్లో ప్రపంచాన్ని ఏలే స్థాయికి ఎదిగారని అన్నారు.అనంతరం ముగ్గుల పోటిల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కోఆర్డినేటర్ తౌటం రవీందర్, మండల మాజీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ వాసాల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లోపతంగుల పండుగ
### హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జనవరి 13 (తెలంగాణ వాణి టౌన్)

ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,చిన్నారులతో కలిసి పతంగులు ఎగురవేసిన హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని,భోగి భాగ్యాలు,సంక్రాంతి సంబరాలు,కనుమ కృప కటాక్షాలు అందరికీ ఉండాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున "నాయిని విశాల్ ట్రస్ట్ "ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసిన పతంగుల పండుగ కార్యక్రమానికి కుటుంబ సమెతంగా ఎమ్మెల్యే,నగర మేయర్ సుధారాణి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథులుగా హాజరైనారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో,చిన్నారులతో కలసి సరదాగా పతంగులను ఎగురవేశారు.ఈ పతుంగుల మాదిరిగానే మనిషి తన మనసును స్వేచ్ఛాయుత వాతావరణంలో గడిపేందుకు వీలుగా నడుచుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలు జరుగుతున్నాయని తెలిపారు.తెలుగు సంప్రదాయాల్లో సంక్రాంతి పండుగ ఎంతో ప్రత్యేకమైనదని ప్రజల జీవితంలో భాగమైన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు.భోగి,సంక్రాంతి,కనుమ మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగలో ప్రజలందరికీ భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.పతంగుల పండుగలో చిన్నారులు తగిన జాగ్రత్తులు తీసుకోవాలని,తల్లితండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని గుర్తు చేశారు.ప్రతియేటా నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పతంగులను పంపిణీచేసి,విచ్చేసినా వీక్షకులకు,పిల్లల ప్రభుత్వ అధికారులు సదుపాయాలు కల్పించారు.స్టేడియం ఆవరణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహణ




కమలాపూర్ తెలంగాణ వాణి ప్రతినిధి ( జనవరి 13 )

కమలాపూర్ మండల కేంద్రం లోని పనగట్ల ప్రాంతం లో స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 14 వ తేదీ మంగళవారం రోజు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు స్టార్ యూత్ అధ్యక్షులు కొంతం క్రాంతి కుమార్ తెలిపారు. మహిళలోని ప్రతిభను వెలికి తీసి, సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకే ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో విద్యార్థినిలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితెల ప్రణవ్ హాజరవుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కోదాడ: జనవరి 13(తెలంగాణ వాణి ప్రతినిది)



నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ధన్యవాదాలు.కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నియోజకవర్గ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలచలం నరేష్ అన్నారు. సోమవారంఆయన మాట్లాడుతూ.కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కొలిచలం నరేష్ ను నియమించినందుకు సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ జిల్లా నాయకుల ఆదేశాలతో ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టియుడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు సలహాలు సూచనలతో యూనియన్ బలోపేతంలో భాగంగా ముందుకు కొనసాగుతానన్నారు.

## అనంత పద్మనాభ స్వామి సన్నిధిలో హుజూర్ నగర్ సీఐ చరమంద్ రాజ్



హుజూర్ నగర్ జనవరి 13 (తెలంగాణ వాణి)

ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి కళ్యాణ కార్యక్రమం అనంతరం పద్మనాభస్వామి దర్శించుకున్నారు ఆలాయా విశిష్టతల గురించి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న వివరించు కాకతీయుల కాలం నాటి ఆది వరహా లక్ష్మీనరసింహ ఆలయంలో నక్షత్ర తాబేలు విశిష్టతను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య ప్రధాన కార్యదర్శి గుంటిక కరుణాకర్ రెడ్డి యరగని బిక్షం చిమట సైదులు తదితరులు పాల్గొన్నారు

## యువత దేశం కోసం ముందుండి పోరాడాలి



చౌటుప్పల్,జనవరి 13 (తెలంగాణ వాణి ప్రతినిది)

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లో 16 వార్డు చెరుకు బావి ఏరియాలో అఖిలభారత మహిళా సంఘం మరియు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల సామాన్యుల మీద రోజు రోజుకు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశం అంటుతున్నాయని అన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని అన్నారు. అదేవిధంగా మహిళలు దేశంలో అన్ని రంగాలలో ముందున్నారని ప్రజా సమస్యల మీద కూడా ముందుండి పోరాడి సాధించిన చరిత్ర మహిళలకు ఉందని యువత దేశం కోసం ముందుండి పనిచేయాలని అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యవర్గ సభ్యులు బత్తుల దాసు, డివైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఖయ్యూం పాషా మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ, దొడ్ల అందాలు నాయకులు పంతంగి సోమరాజు, వీరమల్ల యాదయ్య, ఎండి బాబు, ఎండి జానీ, సొల్లేటి శ్రీనివాస్ చారి, ఎల్లంకి సైదులు, బొంగు లింగస్వామి, బొంగు వెన్నెల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్ జనవరి 13(తెలంగాణ వాణి)

హుజూర్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి నివాసంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ కిసన్ రావు పట్టణ మహిళ అధ్యక్షురాలు సావిత్రి ఆధ్వర్యంలో ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు జరిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయనాడు ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన జరుపుకోవడం మాకు ఎంతో సంతోషకరమని వారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి మహిళా జిల్లా కార్యదర్శి ఉదయశ్రీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అనిత ప్రభాకర్ రెడ్డి పాశం కోటమ్మ ఉపేందర్ బాబురావు ముస్తఫా వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
### జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్
### పార్టీ బీమా చెక్కును కార్యకర్త కుటుంబానికి అందజేత



తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో, (జనవరి 13 ) :

కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి ఇటీవల మరణించారు. కాగా పార్టీ సభ్యత్వ బీమా చెక్కు రెండు లక్షలు రాగా దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లి ఇంటి వద్ద సోమవారం రోజున చెక్కును బాధిత కుటుంబసభ్యులు (కుమారస్వామి భార్య సవితకు ) అందజేశారు. పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు.పార్టీకి బలం కార్యకర్తలే అని, పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్న వారికి మంచి రోజులు వస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు తెలిసే ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో బైరాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి , పీఏసీఎస్ మల్లారెడ్డి పల్లె సొసైటీ వైస్ చైర్మన్ ములకలపల్లి జయశంకర్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గోగుల శ్రీనివాస్,బిఆర్ఎస్వీ నాయకులు జట్టి రాజేందర్, నాయకులు పిడుగు రాజేందర్,యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వంగపాడు కాంగ్రెస్ పార్టీలో చీలికలు..?



హనుమకొండ జనవరి13 (తెలంగాణవాణి ప్రతినిది)

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ డివిజన్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అరికెల.సుమన్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలందరికీ భోగి,సంక్రాంతి అదే విధంగా ప్రియతమ నాయకురాలు ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం వంగపాడు గ్రామంలో కొంతమంది టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులు భూకబ్జాదారులు బర్రెల దొంగలు,రేషన్ షాపులో బియ్యం అమ్ముకునే వాళ్ళు వివిధ పార్టీల నుండి కార్పొరేటర్ గా పోటీ చేసి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు.కొత్తగా పార్టీలో చేరిన వారిపై అరికెల సుమన్ నిందలు మోపారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పాత వారికి సంబంధం లేనట్లు రెండు వేరువేరు గ్రూపులు ఉన్నట్లు ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు స్థానిక ఎమ్మెల్యే నాగరాజు మా రెండో డివిజన్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమస్యలను సరిచేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నై సుధాకర్, పల్లెబోయిన బాబు సిలువేరు.రమేష్,సిలువేరు అమర్,మండల.అశోక్,పిండి గట్టన్నా అరిచెల్ల. ఆదాం అరికెళ్ల రాణి,పొన్నాల ఉదయ,సరోజన మహిళలు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజల పక్షాన పోరాటమే

# పొన్నమన్న ఆరాటం..

## బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమాలు

**నాడు పీపుల్స్ వార్.... నేడు బీఎస్పీ వరకు రాజకీయ ప్రస్థానం కొనసాగింపు**



చిట్యాల/టేకుమట్ల:జనవరి 13 (తెలంగాణ వాణి)

గౌడ సామాజిక వర్గంలో పుట్టి..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న పులిబిడ్డ పొన్నం బిక్షపతి గౌడ్ చిన్నప్పటి నుంచే తిరుగుబాటు తత్వాన్ని పునికి పుచ్చుకున్నాడు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన పొన్నం మణెమ్మ-మొండయ్య దంపతులకు అక్టోబర్ 10, 1974న జన్మించాడు.చిన్నప్పటి నుంచే సోషలిజం భావాలను అలవర్చుకున్న ఆయన పదవ తరగతి వరకు విద్యనుభ్యసించాడు.చదువుకునే రోజుల్లోనే నిషేధిత పీపుల్స్ వార్ పార్టీకి ఆకర్షితుడై ఆ పార్టీకి సానుభూతిప రుడుగా పనిచేశారాయన.తండ్రికి ఆసరాగా వ్యవసాయం చేసు కుంటూ గీతా వృత్తిని నేర్చుకు న్నాడు.సమాజంలో జరుగుతున్న అవినీతిని,బహుజన సమాజంపై అగ్రవర్ణాలు చేస్తున్న పెత్తనాన్ని ఎదిరించడంలో పొన్నం బిక్షపతి గౌడ్ దిట్ట.బడుగు,బలహీన వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాలను ఎదిరించడం,బహుజనుల హక్కుల కోసం పోరాటం చేయడంతో ఆయ న ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొ న్నాడు.అడుగుతే వచ్చేది బిక్షం..పోరాడితే వచ్చేదే రాజ్యాధికారమంటూ బహుజన సమాజాన్ని చైతన్యం చేస్తూ.. బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేసేందుకు సన్నద్ధం చేస్తున్నాడు.ఈ దశలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నాయకత్వంలో 2021లో బీఎస్పీ పార్టీలో చేరాడు.అనంతరం బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జిగా,జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షు డిగా పనిచేస్తూ బహుజనులను ఏకం చేయడం కోసం నిరంతరం ఆయన కృషి చేస్తున్నాడు.అలాగే గత 5 సంవత్సరాలుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసా గుతూ.గౌడన్నలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆయన 2020లో గౌడ హక్కుల సాధన పేరిట టేకుమట్ల మండలం నుంచి చిట్యాల,మొగ్గుళ్ళపల్లి,రేగొండ, గణపురం,భూపాలపల్లి వరకు పాదయాత్రను నిర్వహించి జిల్లా కలెక్టర్ కు గౌడ హక్కుల సమస్య లపై నివేదికను సమర్పించారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం నిరంతరం పరితపించే పొన్నం బిక్షపతి గౌడ్ ఉన్నతమైన స్థానంలో నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# విశిష్టజంతువు పులి



పులి అనేది కర మృగమైనప్ప టికి మానవ సమాజంలో దానికి ఒక విశిష్ఠ స్థానం ఉన్నది.ఫలానా వాడు పులి లాంటి వాడురా అంటే అది చాలాగౌరవంగా పరిగణింపబ డుతుంది.నిజానికి అడవికి రాజుగా సింహాన్ని చెబుతాము.దానికి పోటీ వచ్చే మృగం ఏదన్నా ఉన్నదా అంటే పులినే చెప్పాలి.అయితే వీటి మధ్య ఓ ప్రధానమైన తేడా ఏమిటంటే సింహాలు 10 నుంచి 15 వరకు ఓ మందగా జీవిస్తాయి.పులి మాత్రం ఎప్పుడూ ఒంటరిగా జీవించడానికి ఇష్టపడుతుంది. పులి జీవన ప్రమాణం 15 నుంచి 20 ఏళ్ళు మాత్రమే.సగానికి సగం పులి పిల్లలు మొదటి రెండు సంవత్సరాల్లోనే వివిధ కారణాలతో మరణిస్తుంటాయి.ప్రపంచంలో ఎక్కువగా వీటి సంఖ్య మన దేశం లోనే ఉండగా అదీ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గణనీయంగా ఉన్నాయి. దాదాపుగా 3,167 గా ఉన్న మొత్తం పులుల్లో 300 కి పైగా మధ్యప్రదేశ్ లో ఉన్నాయి. ఆ తర్వాత ఉత్తరాఖండ్,ఉత్తర ప్రదేశ్,మహారాష్ట్ర,గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఉన్నాయి.పులి రాత్రి పూట మాత్రమే తన ఆహారానికి కావలసిన వేట చేస్తుంది.మనిషి కళ్ళ కంటే ఆరు రెట్లు చీకట్లో చూడగలిగే శక్తి దానికి ఉంది.కనుక పొదల్లోనూ,చెట్ల మధ్య లోనూ నక్కి ఉండి తనకి కావలసిన జంతువు యొక్క శబ్దాల్ని వింటూ అనువైన సమయంలో విరుచుకు పడుతుంది.పులి పంజా సింహం యొక్క ముందు కాళ్ళ కంటే కూడా శక్తివంతంగా ఉంటుంది.ఎలాంటి జంతువునైనా ఒకటి రెండు దెబ్బలతో నే పడేస్తుంది.ఆ తర్వాత పీకని కొరికేస్తుంది.దాని ప్రధాన ఆహారం దుప్పి,లేడి,అడివి పంది,ఎద్దు,కుందేలు ఇలా చాలా వాటిని తింటుంది.పక్షులు,చేపలు ఇంకా చిన్న జంతువుల్ని కూడా తింటుంది.పులి స్వభావాన్ని అధ్యయనం చేసిన నిపుణులు చెప్పేదేమంటే సాధ్యమైనంతవరకు మనిషి ని చూస్తే తప్పుకుని వెళ్ళిపోతుందని. మనం అడివి లో నివసిస్తూ, ఒక్కసారి పులిని చూశాము అంటే దాని అర్థం దానికి ముందే మనల్ని కనీసం ఆ పులి యాభై సార్లు చూసి ఉంటుందని!అయితే దాన్ని ప్రతిఘటించినట్లయితే తప్పకుండా చంపితీరుతుంది.పెద్ద జంతువు ని వేట చేస్తే దాన్ని తింటూ ఓ వారం గడుపుతూ విశ్రాంతి తీసుకుంటుంది. ముఖ్యంగా చల్లగా ఉన్నచోట అంటే వాగుల పక్కన,పొదల మాటున,గుహల్లో,ఇంకా చెట్ల నీడన కూడా గంటలకొద్దీ గడుపుతుంది.నీళ్ళలో చాలాసేపు ఈదుతూ కాలం గడపడం పులికి చాలా ఇష్టం.తోటి పులులు కనబడితే కళ్ళతోనే మాట్లాడుకుంటాయి.తన ఆధిపత్య ప్రాంతంలోకి మరో మగ పులి వస్తే సహించదు.అయితే ఎద కి వచ్చిన సమయంలో అడివి లో పెద్ద గా గర్జన చేస్తుంటాయి.ఆ శబ్దం మూడు మైళ్ళ దాకా వినిపిస్తుంది.అది విన్న ఆడ పులి జత కట్టడానికి వస్తుంది. ఆడపులి తన ఆధిపత్య ప్రాంతం గా 15 నుంచి 20 కి.మీ.ని ఉంచుకుంటుంది.మగ పులి ఇంత కంటే ఎక్కువ ప్రాంతాన్ని తన ఆధీనంలో ఉన్నట్లు ప్రకటిస్తుంది.అంటే అక్కడ ఉన్న జంతుజాలం అంతా తనది అన్నట్లుగా భావించుకోవడం.ఒకరి ప్రాంతం లోకి మరొక పులి వచ్చినట్లయితే పోరు జరుగుతుంది.గెలిచినది విజయవంతంగా ఆ ప్రాంతాన్ని ఆక్రమిస్తుంది.అయితే పులిని మించిన కర మృగం వంటి మనిషి అడవుల్లోకి వెళ్ళి వాటి టెరిటరీ ని ఆక్రమిస్తుంటాడు. దాని ప్రభావం వల్ల పులుల జనాభా గణనీయంగా తగ్గిపోయింది. వాటికి ఎక్కడకి వెళ్ళాలో అర్థం గాక గ్రామాల మీద పడితే వాటిని హతమారుస్తుంటారు.పులి ముసలిదై,పళ్ళు ఊడిపోయిన స్థితి లో మరే జంతువు ని వేటాడే శక్తి ఉండదు.అలాంటి సమయం లో మాత్రం ఆహారం కోసం మనిషి ని కూడా వేటాడుతుంది.అది తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి.ఏనుగులకి,ఎలుగుబంట్లకి పులి భయపడుతుంది.వాటి జోలికి పోదు. అయితే బెంగాల్ టైగర్ ఏనుగు పైకి కూడా లంఘించి చంపుతుంది.పులి గంటకి ముప్పై నుంచి నలభై మైళ్ళ దాకా పరుగెడుతుంది.అంటే చీతా కంటే తక్కువ వేగమే,కాని శక్తి విషయం లో పులి ముందంజలో ఉంటుంది. మూడున్నర నెలలు గెస్టేషన్ పీరియడ్. ఆడ పులి గర్భం తో ఉన్నప్పటికీ చివరి 12 రోజులలో మాత్రమే అలా కనిపిస్తుంది. ఉత్తరాఖండ్ లోని జిం కార్బెట్ నేషనల్ టైగర్ పార్క్ 500 ఎకరాల విస్తీర్ణం లో విస్తరించి ఉంది.అక్కడ పులులు స్వేచ్ఛగా తిరుగుతుంటాయి.వేటాడానికి అనుమతి లేదు. బాంధవ్ గఢ్,రణతం బోర్ వద్ద ఉన్న పార్క్ లలో సైతం వేటాడడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వదు. అక్కడ కూడా స్వేచ్ఛగా తిరుగుతుంటాయి. నాగార్జున సాగర్-శ్రీ శైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశం లోని రిజర్వ్ ల్లో పెద్దది.నల్లమల అడవి లో నల్గొండ,మహబూబ్ నగర్,కర్నూలు,ప్రకాశం జిల్లాల్లో ఇది విస్తరించి ఉంది. తరించిపోతున్న పులుల సంఖ్య ని పెంచడానికి అంతర్జాతీయం గా ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం కేవలం 13 దేశాల్లో మాత్రమే పులులు మనుగడ సాగిస్తున్నాయి.మిగతా దేశాల్లో వాటి శరీర భాగాలకి ఉన్న డిమాండ్ వల్ల వేటగాళ్ళ చేతుల్లో కనుమూస్తున్నాయి. మన దేశం లోని రేవా ప్రాంతం లో ఉండే తెల్ల పులి దాదాపుగా అంతరించిపోయింది.అరుదైన జంతువుల్ని సంరక్షించడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో దినోత్సవాల్ని జరిపి ఆ తర్వాత మర్చిపోవడం కాదు,ఆ స్ఫూర్తిని భావితరాల్లో కూడా ప్రభావవంతం గా పాదుకొల్పాలి.అప్పుడు మాత్రమే ఫలితం ఉంటుంది.



**మూర్తి కెవివిఎస్**
**(చర వాణి:78935 41003)**

# విషాదాన్ని మిగుల్చుతున్న కార్చిచ్చులు!

నూతన సంవత్సర వేడుకలతో పాటు క్రిస్మస్ పర్వదినాలను ఘనంగా జరుపుకొని సేదదీరుతున్న వేళ జనవరి 07, 2025 రోజున కాలిఫోర్నియా లాస్ ఏంజెలిస్ ప్రాంతంలో ప్రారంభమైన 'అణుబాంబు విస్ఫోటనం' లాంటి "కార్చిచ్చు లేదా వైల్డ్‌ఫైర్" గత వారం రోజులుగా ఐదు ప్రాంతాలను ఆక్రమించడం, 2 లక్షలకు పైగా ప్రజలను హుటాహుటిన సురక్షిత స్థానాలకు లేదా శిబిరాలకు తరలించడం, మరో 2 లక్షల ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి హెచ్చరికలు జారీ చేయడం, ఇప్పటికే కనీసం 16 మంది అగ్ని కీలలకు ఆహుతి కావడం, దాదాపు 16 మంది ఆచూకీ లభించకపోవడం, లెక్కకు మించి అమెరికన్లు గాయాలపాలు కావడం, 12,300 పైగా ఇండ్లు కాలి బూడిద కావడం, అనేక లక్షల ఇండ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం, అత్యంత సంపన్నుల అద్దాల మేడలు సహితం మంటల్లో కాలి బూడిదై కుప్పకూలడం, దాదాపు 70 కిమీ వేగంతో విస్తరిస్తున్న కార్చిచ్చు నేటికీ అదుపులోకి రాకపోవడంతో అమెరికాతో పాటు ప్రపంచ మానవాళి తమ సంతాపాలను, సహానుభూతులను ప్రకటించడం జరుగుతోంది. మంటలకు ధనిక పేదల వ్యత్యాసాలు తెలియవు, అగ్ని ముందు అందరూ సమానమే. అత్యంత సంపన్న బిలియనీర్లు, అమెరికా అగ్ర రాజకీయ నాయకులు, హాలీవుడ్ అగ్ర నటుల ఇండ్లు కూడా కార్చిచ్చు కోరల్లో చిక్కి బూడిదై పోయాయి. తొలుత 07 జనవరిన 'పాలిసేడ్స్' ప్రాంతంలో మొదలైన చిన్న కార్చిచ్చు వారం రోజుల అనంతరం 90 శాతం కాలిబూడిదై నేడు దాదాపు 40 వేల ఎకరాలకు విస్తరించడంతో ఆస్తి, ప్రాణ నష్టాలు అధికంగా నమోదు అవుతున్నాయి. 'ఈటన్' ప్రాంత కార్చిచ్చులు 14,000 ఎకరాలకు, 'హర్స్ట్' ప్రాంత కార్చిచ్చులు 700 ఎకరాలకు, 'లిడియా' ప్రాంత కార్చిచ్చులు దాదాపు 500 ఎకరాలకు, 'కెన్నెత్' ప్రాంత కార్చిచ్చులు 800 ఎకరాలకు, 'సన్‌సెట్' ప్రాంత కార్చిచ్చులు 60 ఎకరాలకు విస్తరించగా, అదుపు చేయలేని నిస్సహాయ స్థితికి అమెరికన్ యంత్రాంగం చేరింది. నేటికీ క్షణక్షణం ఎగిసిపడుతున్న మంటలతో పాలిసేడ్స్ ఏరియాలో ఐదుగురు, ఈటన్ ప్రాంతంలో 11 మంది చనిపోగా, వేల లక్షల నివాసితులను ఉన్నఫలంగా ఖాళీ చేయించడం కొనసాగుతోంది. కాలిఫోర్నియా ప్రాంతంలో కార్చిచ్చులు తరుచుగా ఎగిసిపడడానికి సహజ ప్రకృతి ప్రకోపంతో పాటు మానవ తప్పిదాలు కూడా కారణం అవుతున్నాయి. ప్రతికూల వాతావరణ మార్పులతో సగటు ఉష్ణోగ్రతలు పెరగడం, భూ ఉపరితలం పూర్తిగా ఎండలకు ఎండుతూ పొడిబారడం జరుగుతోంది. 2023-24 ఏడాది అత్యంత వేడి కలిగిన వడ గాలులను చవిచూసాయి. అటు తీవ్రమైన వడగాలులు, ఇటు పచ్చదనం ఎండిపోయి పొడిబారడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లు కార్చిచ్చు వేగంగా ఇతర ప్రాంతాలకు విస్తరిస్తూ, అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నాలకు సహితం లొంగడం లేదు. ప్రతికూల వాతావరణ మార్పుల కారణంగా కార్చిచ్చులు గంటకు 70 మైళ్లకు పైగా వేగంతో వీస్తున్న వడగాలులు తోడవడం, అడవుల్లో ఎండిపోయిన వృక్ష సంపద మంటలు సులభంగా వ్యాప్తి చెందడానికి ఊతం ఇవ్వడం, కరువుకాటకాలు వెంటాడడం, గాలిలో తేమ తగ్గడం, వర్షపాతం సగటు కన్న చాలా తక్కువగా నమోదు కావడం, ఉష్ణోగ్రతలు అతిగా రికార్డు కావడం, అటవీ ప్రాంత సమీపంలో అర్బన్ కాలనీలు నిర్మింపబడడం (వైల్డ్‌ల్యాండ్-అర్బన్ ఇంటర్‌ఫేజ్) లాంటి పలు కారణాలతో నేటి కార్చిచ్చు ప్రభావంతో తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది.



సాధారణంగా మే-అక్టోబర్ వరకు కనిపించే కార్చిచ్చులు నేడు ఏడాది కాలం పాటు కనిపించడం రాబోయే ప్రమాదానికి హెచ్చరికగా తీసుకోవాలి. ఈ సీజన్లో తక్కువగా కనిపించే కార్చిచ్చులు నేడు తీవ్ర స్థాయిలో ఎగిసి పడడంతో అమెరికన్లు సహితం ఆశ్చర్యపోతూ, నిస్సహాయంగా చూస్తూ నిలబడవలసి వస్తున్నది. 2020-21లో నమోదైన కార్చిచ్చుల ఫలితంగా ఇప్పటికే దాదాపు 7 లక్షల హెక్టార్ల ప్రాంతం కాలి బూడిదగా మారిపోతూ బిలియన్ డాలర్ల ఆస్తి నష్టమై కాకుండా ప్రాణ నష్టం కూడా చవి చూడడం గమనించారు. నేడు అభివృద్ధి పేరుతో అగ్ర రాజ్యాలు విడుదల చేస్తున్న విచక్షణారహిత విపరీత కార్బన్ ఉద్గారాలతో వాతావరణ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరగడం, కార్చిచ్చులను ఉసిగొల్పడం కొనసాగుతున్నది. ఇప్పటికైనా అమెరికా కార్చిచ్చుల నుంచి గుణపాఠాలను నేర్చుకొని సమస్య మూలాలను తెలుసుకొని పరిష్కారాలను కనుగొనేందుకు ముందు నడవాలి. ఎవరు తీసిన గోతిలో వారే పడవద్దు. ఎవరు కూర్చున్న కొమ్మను వారే నరుక్కోవద్దు. ప్రపంచవ్యాప్తంగా పలు సందర్భాల్లో అనేక దట్టమైన కారడవులు అడవులు అగ్నికి ఆహుతి కావడం చూసాం. వాతావరణ మార్పులతో ప్రతి ఏడాది సగటు ఉష్ణోగ్రతలు క్రమంగా పెరగడం, వర్షపాతం తగ్గడం, వడగాలులు వీచడం, గాలిలో తేమలు తగ్గడం లాంటి పలు కారణాలతో రోజు రోజుకు ప్రపంచ దేశాలు కార్చిచ్చుల రూపంలో అగ్ని ప్రమాదాలకు దగ్గర అవుతున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. కార్చిచ్చుల ప్రభావం కాలిఫోర్నియా ప్రాంతానికే పరిమితం కాదని గమనించి, రానున్న రోజుల్లో వాతావరణ ఉష్ణోగ్రతలు పెరిగిన కొద్దీ కార్చిచ్చుల ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి.

..............................

# BUSINESS



## త్వరలోనే టాటా ఈవీ బైక్ లాంచ్.. అసలు నిజం ఏంటంటే?

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాడకం వేగంగా పెరుగుతోంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో ప్రముఖ కంపెనీలు దూసుకుపోతున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల విభాగంలో గుర్తింపు పొందిన తర్వాత టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బైక్‌ల తయారీకి సిద్ధమవుతున్నట్లు పలువురు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాలపై పెరుగుతున్న డిమాండ్ దృష్టిలో పెట్టుకుని దేశీయ కంపెనీ అయిన టాటా మోటర్స్ ఈవీ బైక్స్ లాంచ్ చేయడానికి చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా టాటా ఈవీ బైక్ పట్టణ ప్రాంతాల్లోని ట్రాఫిక్ సమస్యను తీర్చడంతో పాటు పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బైక్‌ల తయారీ ప్రణాళికలను అధికారికంగా ప్రకటించనప్పటికీ, మార్కెట్ ఊహాగానాలతో పాటు సోషల్ మీడియా చర్చలు బట్టి చూస్తే త్వరలోనే టాటా మోటర్స్ ఈవీ బైక్‌ను లాంచ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. టాటాకు సంబంధించిన మొదటి ఎలక్ట్రిక్ బైక్ ఫీచర్ల గురించి పుకార్లు విస్తృతంగా షికార్లు చేస్తున్నాయి. పుకార్ల ప్రకారం టాటా ఈవీ బైక్ గరిష్టంగా గంటకు 80-100 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయేలా రూపొందిస్తున్నారు. అలాగే ఈ ఈవీ బైక్‌ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 150 నుంచి 200 కిలో మీటర్ల మైలేజ్ ఇచ్చేలా లాంచ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. టాటా బైక్ టాటా మోటార్స్ స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ, వివిధ పరిస్థితుల కోసం రూపొందించిన మల్టీ-రైడింగ్ మోడ్‌లతో సహా అధునాతన సాంకేతికతతో తన ఎలక్ట్రిక్ బైక్‌ను సన్నద్ధం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఈ బైక్ బ్యాటరీ సాంకేతికతను ఉపయోగించి టాటా అద్భుతమైన యూజర్ ఫ్రెండ్లీ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇంటర్నెట్ లేకుండానే యూపీఐ చెల్లింపులు..




భారతదేశంలో 2016లో నోట్ల రద్దు తర్వాత యూపీఐ చెల్లింపులు గణనీయంగా పెరిగాయి. భౌతిక నగదు లేకుండా చెల్లింపులను సులభతరం చేసేలా ఎన్‌పీసీఐ యూపీఐ చెల్లింపులను లాంచ్ చేసింది. చిల్లర సమస్యకు యూపీఐ చెల్లింపులు చెక్ పెట్టాయి. అయితే యూపీఐ చెల్లింపులు చేయాలంటే కచ్చింగా ఇంటర్నెట్ కావాలి అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇంటర్నెట్ అవసరం లేకుండా యూపీఐ చెల్లింపులను ఎలా చేయాలో? ప్రస్తుతం డిజిటల్ యుగంలో యూపీఐ మన రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారింది. రెస్టారెంట్‌లో షాపింగ్ చేయడానికి లేదా భోజనానికి చెల్లించాలన్నా మనలో చాలా మంది ఆన్‌లైన్ చెల్లింపులపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. అయితే ఈ లావాదేవీలు ఇంటర్నెట్ కనెక్టివిటీపై ఆధారపడి ఉంటాయి. అయితే ఒక్కోసారి ఇంటర్నెట్ సరిగ్గా పని చేయకపోతే మన యూపీఐ చెల్లింపులకు అంతరాయం కలిగిస్తుంది. అయితే ఇంటర్నెట్ లేకుండాన యూపీఐ చెల్లింపులను చేయవచ్చని చాలా మందికి తెలియదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ఇంటర్నెట్ సదుపాయం లేకుండా యూపీఐ చెల్లింపులను అనుమతించే కొత్త సేవను ప్రవేశపెట్టింది. యాక్టివ్ ఇంటర్నెట్ లేకపోయినా యూపీఐ సేవలను అధికారిక యూఎస్ఎస్‌డీ సర్వీస్‌ను ఉపయోగించి యూపీఐ సేవలను పొందవచ్చు.

## పాకిస్థాన్ లో భారీ బంగారు నిల్వలు

ఓటమి ఖాయమనుకుంటున్న క్రికెట్ మ్యాచ్ లో ఆఖరి బాల్ సిక్స్ కొట్టి గెలిస్తే ఎలా ఉంటుందో, అదే మజాను మన పొరుగుదేశం పాకిస్థాన్ పొందుతోంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతలా పతనం అయ్యిందో ప్రపంచానికి తెలుసు. రాజకీయ అస్థిరత, టెర్రరిజం, అంతర్గత కలహాలతో పాకిస్థాన్ దుర్భర స్థితిలో ఉంది. ప్రపంచ దేశాలు అందించే ఆర్థిక సాయంతోనే మనుగడ సాగిస్తోంది. ఇలాంటి కష్టకాలంలో 32.6 మెట్రిక్ టన్నుల భారీ బంగారు నిల్వలను ఆ దేశంలో గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.600 మిలియన్లు ఉంటుందని అంచనా. దాన్ని సక్రమంగా వినియోగించుకుంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకునే అవకాశం ఉంది. పాకిస్థాన్ లోని పంజాబ్ రాష్ట్రంలో గల అటాక్ జిల్లాలో ప్రవహిస్తున్న సింధు నదిలో బంగారు నిల్వలను గుర్తించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ పాకిస్థాన్ (జీఎస్పీ) ఈ నిల్వలను కనుగొంది. 32.6 మెట్రిక్ టన్నుల విలువైన బంగారు నిక్షేపాల విలువ 600 బిలియన్ పాకిస్థాన్ రూపాయలు ఉంటుందని అంచనా. ఈ విషయాన్ని పంజాబ్ మైనింగ్ మంత్రి ఇబ్రహీం హాసన్ మురాద్ ధ్రువీకరించారు. మన పొరుగున మరో దేశం చైనా కూడా ఇటీవలే బంగారు నిల్వలను కనుగొంది. ఈశాన్య ప్రాంతంలోని పింగ్జియాంగ్ కౌంటీలో 1000 టన్నుల అధిక నాణ్యత కలిగిన ఖనిజాన్ని ఆ దేశ పరిశోధకులు గుర్తించారు. దాని విలువ సుమారు 600 బిలియన్ యువాన్లు (రూ.6,914,73 కోట్లు)గా నిర్ధారణ చేశారు. ఇప్పటి వరకూ బయటపడిన అతి పెద్ద బంగారం నిల్వలలో ఇదే అత్యధికమని చెప్పవచ్చు. చైనా దేశంలో దొరికిన బంగారు నిధితో ఆ దేశం పాలకులు సంతోషం వ్యక్తం చేశారు. వారి కన్నా పాకిస్థాన్ పాలకులు సంబరాలు చేసుకుంటున్నారు. తీవ్రమైన ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్న పాకిస్థాన్ కు ఈ నిధి చాలా అత్యవసరం. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆ దేశానికి ఊపిరి అందుతుంది. అయితే ఆ నిల్వలను సక్రమంగా వినియోగించుకోవడమే అత్యంత అవసరం. తీవ్ర ఇబ్బందులతో కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ మళ్లీ గాడిన పడడంతో పాటు దేశంలో ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.



## త్వరలోనే మార్కెట్‌లోకి క్రెటా ఈవీ..




భారతదేశంలో ఈవీ మార్కెట్ రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాల్లో ఎక్కువగా స్కూటర్లే అమ్మకాలు సాగిస్తున్నాయి. కానీ గత కొన్ని రోజులుగా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలను కూడా కొనుగోలుకు ఆసక్తి చూపడంతో చాలా కంపెనీలు తమ సక్సెస్ మోడల్స్‌ను ఈవీ వెర్షన్‌లో రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ హ్యూందాయ్ తన టాప్ సెల్లింగ్ మోడల్ క్రెటా ఈవీను త్వరలో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఎస్‌యూవీల్లో ఒకటైన హ్యూందాయ్ క్రెటా మార్కెట్లోకి ప్రవేశించిన 10 సంవత్సరాల తర్వాత ఈవీ వెర్షన్‌లో లాంచ్ కావడానికి సిద్ధంగా ఉంది. జనవరి 17న జరిగే భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో హ్యూందాయ్ ఎలక్ట్రిక్ క్రెటా లాంచ్ చేయనున్నారు. హ్యూందాయ్ 2015లో ప్రారంభించినప్పటి నుంచి దాదాపు 11 లక్షల క్రెటా యూనిట్లు అమ్ముడయ్యాయి. భారతదేశంలో 10 లక్షల యూనిట్ల విక్రయ మైలురాయిని దాటిన మూడు ఎస్‌యూవీల్లో ఒకటిగా ఉంది. హ్యూందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ గ్రానైట్ గ్రే, డార్క్ నేవీలో డ్యూయల్ టోన్ ఇంటీరియర్ థీమ్‌తో వస్తుంది. ఇక కన్సోల్ విషయానికి వస్తే ఓషన్ బ్లూ సరౌండ్ యాంబియంట్ లైటింగ్‌తో వస్తుంది. డ్యూయల్ కర్విలినియర్ ఇన్ఫోటైన్‌మెంట్ 10.25 అంగుళాల స్క్రీన్‌తో పాటు టచ్-ఎనేబుల్డ్ డ్యూయల్ ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్ కూడా ఉంటుంది. క్రెటా ఎలక్ట్రిక్ 2,610 ఎంఎం వద్ద క్రెటా ఐసీఈకు సమానమైన వీల్‌బేస్‌తో వస్తుంది. క్రెటాలో వాడిన ఫాబ్రిక్ రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ సీసాలతో చేశారు.

## అమెరికాతో ప్రపంచంలో అనిశ్చితి




అమెరికా వాణిజ్య విధానం వల్ల ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా అన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్ట్ ట్రంప్ ప్రభుత్వ ప్రతిపాదిత సుంకాలు, పన్నుల పెంపు, నియంత్రణ నిబంధనలను అమల్లోకి వస్తే ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు. శనివారం ఆమె ఓ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా స్థిరంగా అభివృద్ధి కొనసాగుతున్నప్పటికీ 2024-25లో భారత వృద్ధిరేటు స్వల్పంగా బలహీన పడవచ్చునని అన్నారు. జిడిపి బలహీన పడటానికి కారణాలేమీ జార్జివా వివరించలేదు. దీనిపై మరిన్ని వివరాలను ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై రాబోయే నివేదికలో పొందుపర్చుతామన్నారు. ప్రాంతీయంగా విభేదాలు ఉన్నా, గ్లోబల్ వృద్ధిరేటు నికరంగా ఉంటుదన్నారు. ఐఎంఎఫ్ వరల్డ్ ఎకానమీ ఔట్‌లుక్ ప్రకారం అమెరికా వద్ధిరేటు అంచనాలకన్నా మెరుగ్గా ఉంటుందని చెప్పారు. యూరోపియన్ యూనియన్ అభివృద్ధి నిలిచిపోవచ్చన్నారు. బ్రెజిల్ ఆర్థిక వ్యవస్థపై అధిక ద్రవ్యోల్బణం ప్రభావం చూపుతుందన్నారు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రెండో ఆర్థిక వ్యవస్థ చైనాలో ప్రతికూల ద్రవ్యోల్బణం నెలకొందన్నారు. దేశీయంగా డిమాండ్లకు సవాళ్లు ఎదురవుతాయన్నారు. అన్ని రకాల చర్యలు తీసుకున్నా తక్కువ ఆదాయ దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ట్రంప్ ప్రభుత్వం అమలు చేసే సుంకాలు, పన్నులు, నియంత్రణ నిబంధనలను అమల్లోకి తెస్తే మరింత ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అదనపు సుంకాలను విధించే ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. జనవరి 20న ఆయన అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుంకాలను పెంచాలనేది ఆయన ప్రధాన ఉద్దేశ్యంగా బహిరంగంగా ప్రకటించారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను మరింత పెంచుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ సరఫరా వ్యవస్థపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలు అనిశ్చితికి గురవుతాయన్నారు.

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..

గత వారం తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న సూచీలు ఈ వారాన్ని కూడా అదే ధోరణితో ప్రారంభించాయి. సోమవారం ఉదయం అన్ని సూచీలు నష్టాల్లోనే




ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ ప్రస్తుతం ఐదు వందల పాయింట్ల నష్టంలో ఉంది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే భారీ నష్టాలను చవిచూస్తోంది విదేశీ మదుపర్ల నిధుల ఉపసంహరణ, అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు, ద్రవ్యోల్బణ గణాంకాలు మొదలైనవి దేశీయ సూచీలను కుంగదీస్తున్నాయి. గత వారం తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న సూచీలు ఈ వారాన్ని కూడా అదే ధోరణితో ప్రారంభించాయి. సోమవారం ఉదయం అన్ని సూచీలు నష్టాల్లోనే ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ ప్రస్తుతం ఐదు వందల పాయింట్ల నష్టంలో ఉంది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే భారీ నష్టాలను చవిచూస్తోంది గత శుక్రరం ముగింపు (77, 378)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 700 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో వంద పాయింట్లు కోల్పోయి 76, 535వ కనిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. చాలా రోజుల తర్వాత 77 వేల దిగువకు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10: 10 గంటల సమయంలో 523 పాయింట్లు కోల్పోయి 76, 855 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే భారీ నష్టాలతో రోజును ప్రారంభించింది. ప్రస్తుతం ఉదయం 10:10 గంటల సమయంలో 186 పాయింట్ల నష్టంతో 23, 242 వద్ద కొనసాగుతోంది.

# సినీ వినోదం

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



మరింత
రెట్టింపు
చేసేలా



## అంతా బాగానే ఉంది

నాకు ఎలాంటి సమస్యల్లేవు. అంతా బాగానే ఉంది ” అని సినీ హీరో విశాల్ స్పష్టం చేశారు. హీరో విశాల్ ఆరోగ్యంపై ఇటీవల సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారం జరిగిన సంగతి విదితమే. వీటిపై విశాల్ తాజాగా స్పందించారు. శనివారం సాయంత్రం 'మద గజ రాజ' ప్రీమియర్‌కు హాజరై.. తాను ఆరోగ్యంగానే ఉన్నానని ప్రకటించారు. ” మా నాన్న అంటే నాకెంతో ఇష్టం. ఆయన వల్లే నేనెంతో ధైర్యంగా ఉన్నా. జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడుతున్నా. ఈ విషయాన్ని ఇప్పుడు ఎందుకు చెబుతున్నానంటే.. మూడు లేదా ఆరు నెలలకొకసారి సినిమాల నుంచి విశ్రాంతి తీసుకుని వెళ్లిపోతున్నానని కొంతమంది అంటున్నారు. ప్రస్తుతం నాకు ఎలాంటి సమస్యల్లేవు. అంతా బాగానే ఉంది. ఇప్పుడు నా చేతులు వణకడం లేదు. మైక్ కూడా కరెక్ట్‌గా పట్టుకోగలుగుతున్నా. ఇటీవల మీరు చూపించిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. నా తుది శ్వాస వరకూ మీ అభిమానాన్ని మర్చిపోను. గెట్ వెల్ సూన్, కమ్ బ్యాక్ అంటూ మీరు పెట్టిన సందేశాలు కోలుకునేలా చేశాయి ” అని విశాల్ తెలిపారు. ఇటీవల జరిగిన ఈవెంట్‌తో పోలిస్తే ఈ ప్రోగ్రాంలో ఆయన ఆరోగ్యంగా, ఫిట్‌గా కనిపించారు. విశాల్ హీరోగా సుందర్.సి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మదగజరాజ'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా గత వారం చెన్నైలో చిత్రబఅందం ప్రత్యేక ఈవెంట్ నిర్వహించింది. ఇందులో విశాల్ పాల్గన్నారు. సినిమా గురించి మాట్లాడుతున్న సమయంలో.. ఆయన చేతులు వణికాయి. పూర్తి నీరసంగా కనిపించారు. దీంతో ఈవెంట్‌లో పాల్గన్నవారు కంగారుపడ్డారు. దీనిపై యాంకర్ మాట్లాడుతూ.. విశాల్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారని వెల్లడించారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. విశాల్‌కు ఏమైంది ? అంటూ స్థానిక, ఆంగ్ల పత్రికల్లోనూ వార్తలు వచ్చాయి.

## పాన్ ఇండియా స్థాయిలో..

ఓ తెలుగు అమ్మాయికి సినిమాల్లో అవకాశాలు రావడం అంటే.. ఓ పెద్ద అద్భుతం జరిగినట్టే. అందం, అభినయం ఉన్నప్పటికీ తెలుగు అమ్మాయిలను మేకర్స్ పట్టించుకోకపోవడం బాధాకరం. అయితే అవకాశం ఇస్తే పరభాషా హీరోయిన్లకి దీటుగా సత్తా చాటుతామని నిరూపించిన తెలుగు హీరోయిన్లలో వైష్ణవి చైతన్య ఒకరు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా కెరీర్ మొదలుపెట్టిన వైష్ణవి చైతన్యకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. 'లవ్ ఇన్ 143 అవర్స్, ది సాఫ్ట్‌వేర్ డెవలపర్, అరెరె మానస, మిస్సమ్మ' వంటి తదితర షార్ట్ ఫిల్మ్స్ వైష్ణవి చైతన్యకు పాపులారిటీ తెచ్చిపెట్టాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఆ గుర్తింపుని



దర్శకత్వంలో వచ్చిన 'బేబీ' చిత్రం వైష్ణవి కెరీర్‌ను మలుపు తిప్పింది. ఏమాత్రం అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా బాక్స్ఆఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను సాధించి చిత్ర పరిశ్రమను సర్‌ప్రైజ్ చేసింది. 'బేబీ' విజయంలో వైష్ణవిదే కీలకపాత్ర. అందుకే ఆమెకు ఉత్తమ నటిగా ఫిల్మ్ ఫేర్ అవార్డు దక్కింది. దీంతో వైష్ణవికి అవకాశాలు క్యూకట్టాయి. ప్రస్తుతం ఆమె 'జాక్' సినిమాలో సిద్ధు జొన్నలగడ్డ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో ఆమె ముస్లిం అమ్మాయిగా కనిపించనుందని అని మేకర్స్ పోస్టర్ ద్వారా కన్ఫర్మ్ చేశారు. ఈ సినిమాలోనూ ఆమె పాత్ర చాలా కీలకంగా ఉండబోతుంది. 'బేబి'తో వైష్ణవి, 'టిల్లు స్క్వేర్' తో సిద్ధు జొన్నలగడ్డ రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి, సూపర్ ఫామ్‌లో ఉన్నారు. దీంతో 'జాక్' పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక తెలుగుతో పాటు తమిళం, కన్నడ ఇండిస్టీల నుంచి కూడా వైష్ణవికి అవకాశాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రెండు తమిళ, కన్నడ సినిమాలకు ఆమె సైన్ చేశారు. అలాగే ఇతర భాషల నుంచి కూడా ఆఫర్లు వస్తున్నాయి. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈ అందాల తార పాన్ ఇండియా కథానాయికగా ఈ ఏడాదిలో మరిన్ని విజయాలను దక్కించుకుంటాననే నమ్మకంతో ఉంది.



## 'మజాకా'.. టీజర్ విడుదల

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సాల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్‌లో రీతు వర్మ

సాయిరాజేష్

హీరోయిన్. ఆదివారం మజాకా హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. మజాకా ఫిబ్రవరి 21న గ్రాండ్‌గా విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. 'ఆడియన్స్ నా నుంచి మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని కోరుకుంటున్నారని వారితో మాట్లాడినప్పుడు తెలిసింది. ముప్పై సినిమాలు చేయడం అంటే ప్రేక్షకులు ఇచ్చిన వరం. వారు కోరుకున్న సినిమా చేయడం నా బాధ్యత. అలాంటి సమయంలో 'మజాకా' నా దగ్గరకి వచ్చింది. 'మేము వయసుకు వచ్చాం' సినిమా చూసినప్పటినుంచి త్రినాధ్‌తో పనిచేయాలని వుండేది. ఫైనల్‌గా 'మజాకా'తో కుదిరింది. త్రినాధ్, ప్రసన్న చాలా నిజాయతీగా పనిచేస్తారు. ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే సినిమా ఇది' అని అన్నారు. డైరెక్టర్ త్రినాథ్ నక్కిన మాట్లాడుతూ.. “మజాకా నాకు చాలా ఇష్టమైన కథ. సినిమా ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. సందీప్‌తో సినిమా చేయాలని వుండేది. ఈ సినిమా తనతో చేయడం చాలా ఆనందంగా ఉంది'అని పేర్కొన్నారు. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ.. 'మజాకా కథ వినప్పుడు నాన్‌స్టాప్‌గా రెండు గంటలు నవ్వుకుంటూనే వున్నా. ఈ సినిమాకి ఎవరు కావాలో కథే తీసుకొచ్చింది. మన్మధుడు తర్వాత అన్షు రీలాంచ్ అవుతున్నారు. చాలా మంచి పేరు వస్తుంది. రావు రమేష్ పాత్ర నవ్వించి నవ్వించి ఆడియన్స్ పేపర్లు చించేలా వుంటుంది. సందీప్ కథ వినగానే చేసేద్దామని అన్నారు' అని తెలిపారు. ఈ కార్యక్రమం లో హీరోయిన్ అన్షు, రైటర్ ప్రసన్న, రావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నోరు జారిన దర్శకుడు

సినిమాలకు హైప్ తేవడానికి స్టేజ్ మీద కొంచెం ఉత్సాహంగా మాట్లాడేస్తుంటారు టీం మెంబర్స్. ఐతే ఆ మాటలు సరదాగా.. చమత్కారంగా ఉంటే ఓకే కానీ.. హద్దులు దాటితేనే ప్రమాదం. సోషల్ మీడియా కాలంలో ప్రతి మాటా ఆచితూచి మాట్లాడాల్సిందే. చిన్న తేడా వచ్చినా పెద్ద కాంట్రవర్సీ అయిపోతుంది. సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా లాంటి సూపర్ హిట్లు అందించిన దర్శకుడు త్రినాథ రావు నక్కిన తాజాగా తన కొత్త చిత్రం మజాకా టీజర్ లాంచ్ కార్యక్రమంలో చేసిన ఒక కామెంట్ తీవ్ర వివాదాస్పదం అవుతోంది. మజాకా చిత్రంలో మన్మథుడు ఫేమ్ అన్షు ఒక కీలక పాత్ర చేసింది. టీజర్లో తన పాత్ర బాగానే హైలైట్ అయింది. ఆమె గురించి త్రినాథరావు మాట్లాడుతూ.. అన్షు ఇప్పుడు ఎలా ఉంది అని ఈవెంట్‌కు హాజరైన అభిమానులను అడుగుతూ.. అలానే ఉందా అన్నాడు. దానికి కొనసాగింపుగా ఆమె సన్నబడింది అని వ్యాఖ్యానించాడు. ఐతే ఈ సినిమాలో పాత్ర చేసేటపుడు ఇలా ఉంటే సరిపోదని బరువు పెరగాలని సూచించినట్లు చెబుతూ ఆయన అభ్యంతరకర వ్యాఖ్య చేశాడు. కొంచెం సన్నబడింది. నేనే కొంచెం తిని పెంచమ్మా తెలుగుకి సరిపోదు. కొంచెం ఎక్కువ సైజుల్లో ఉండాలని చెప్పా. పర్లేదు కొంచెం ఇంప్రూవ్ అయింది. నెక్స్ట్ టైంకి ఇంకా ఇంప్రూవ్ అవుతుంది అని త్రినాథరావు అన్నారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు దారి తీశాయి. బరువు పెరగాలని అంటే ఓకే కానీ.. సైజులు పెరగాలి అనడం మాత్రం అభ్యంతరకరమే. ఫ్లోలో అన్నారో ఏమో కానీ.. ఈ వ్యాఖ్యలైతే త్రినాథరావుకు తీవ్ర విమర్శలు తెచ్చిపెడుతున్నాయి. ఇదే స్పీచ్‌లో అల్లు అర్జున్‌ను త్రినాథరావు అనుకరించడం కూడా చర్చనీయాంశం అయింది.

## ఇక నో హైరానా

ఈ సంక్రాంతికి షెడ్యూల్ అయిన మూడు చిత్రాల్లో బిగ్గెస్ట్ మూవీ.. 400 కోట్లకు పైగా బడ్జెట్లో తెరకెక్కిన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాల మధ్య రిలీజైంది. ఐతే ఆ అంచనాలను గేమ్ చేంజర్ పూర్తి స్థాయిలో అందుకోలేకపోయింది. కానీ వసూళ్లయితే బాగానే ఉన్నాయి. తొలి రోజు ఈ సినిమా చూసిన వాళ్లకు పెద్ద అసంతృప్తి ఏంటంటే.. మూవీలో హైలైట్‌గా నిలుస్తుందని భావించిన నానా హైరానా పాట లేకపోవడం. ఆ ఒక్క పాట మీద పది కోట్లకు పైగా ఖర్చు పెట్టింది చిత్ర బృందం. కాస్ట్లీ లొకేషన్లలో, అనేక సాంకేతిక ఆకర్షణలు జోడించి ఈ పాట తీశారు. దీని ప్రోమో చూసి బిగ్ స్క్రీన్ మీద పాట చూడాలని ఆతృతగా ఎదురు చూశారు ప్రేక్షకులు.



Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JERIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com